


# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com




visit us @ https://www.suryaepaper.com
శనివారం | 21 ఫిబ్రవరి 2026 | విజయవాడ
సంపుటి 19 | సంచిక 123
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర రుతువు, ఫాల్గుణ మాసం శుక్ల పక్షం, చవితి మ.2.00, రేవతి రా.8.15, వర్జ్యం ఉ.8.44 నుంచి 10.16 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 13.30 వరకు దుర్ముహూర్తం ఉ.6.35 నుంచి 8.06 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు



5 లో

- 82,800 దాటిన సెన్సెక్స్
- 316 పాయింట్ల లాభంతో 82,814 వద్ద స్థిరపడిన సెన్సెక్స్
- పీఎస్‌యూ బ్యాంకింగ్, మెటల్ రంగాల షేర్లకు లాభాలు
- ఐటీ రంగ షేర్లలో అమ్మకాల ఒత్తిడి

## సర్' విధుల్లో జ్యుడిషియల్ అధికారులు




6 లో

- సుప్రీం కోర్టు అసాధారణ నిర్ణయం
- మమత సర్కార్, ఈసీల మధ్య నిందలపర్వం
- ఇది దురదృష్టకర పరిణామమని ధర్మసనం ఆవేదన

## ఏపీలో ఏఐ, క్వాంటం
# ఎకో సిస్టం కోసం ఒప్పందాలు

- క్వాంటం-ఏఐ రంగంలో నైపుణ్య శిక్షణ-మౌళిక సదుపాయాల కల్పనపై 7 ఎంఓయులు
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు సమక్షంలో వివిధ సంస్థలతో ఒప్పందాలు








2 లో

ఆంధ్రప్రదేశ్ ను భవిష్యత్ టెక్నాలజీ రంగంలో ఛాంపియన్ గా నిలిపేలా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. అమరావతిని క్వాంటం వ్యాలీగా అభివృద్ధి చేసే ప్రక్రియలో భాగంగా అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేసింది. ఈ క్రమంలో ఢిల్లీలోని భారత మండపంలో జరుగుతున్న ఇండియా-ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ లో రాష్ట్ర ప్రభుత్వం ఏడు ఒప్పందాలు కుదుర్చుకుంది. ఐబీఎం సహా వివిధ ప్రముఖ సంస్థలతో కుదుర్చుకున్న ఈ ఒప్పందాలు సీఎం చంద్రబాబు సమక్షంలో కుదిరాయి. ఏపీలో క్వాంటం-ఏఐ రంగాల్లో నైపుణ్యాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన దిశగా ఈ ఒప్పందాలు ఉపయోగపడనున్నాయి. ఏపీని క్వాంటం-ఏఐ హబ్ గా తీర్చిదిద్దడం అమరావతిలోని క్వాంటం వ్యాలీకి జాతీయ, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తేవడానికి, ఏపీలో ఏఐ-క్వాంటం ఎకో సిస్టం పెంపొందించడానికి బాటలు వేసేలా ఈ ఏడు ఎంఓయులను ప్రభుత్వం కుదుర్చుకుంది.

## ప్రతి ఒక్కరికి, ప్రతిచోటుకు
# ఏఐ ఫలాలు

- భారత్, అమెరికా టెక్ భాగస్వామ్యం కీలకం
- సముద్ర గర్భ కేబుల్స్‌కు గేట్‌వేగా విశాఖపట్టణం
- రూ.1.36 లక్షల కోట్లతో వైజాగ్‌లో ఫుల్ స్టాక్ ఏఐ హబ్
- గూగుల్ ఫీచర్ల వినియోగం భారత్‌లోనే ఎక్కువ
- ఏఐ సమ్మిట్‌లో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ కీలక ప్రకటనలు



6 లో

'ఇది వేగవంతమైన పురోగతి, కొత్త ఆవిష్కరణల యుగం'అని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ అన్నారు. అయితే వీటితో అత్యుత్తమ ఫలితాలే వస్తాయని కచ్చితంగా చెప్పలేమని ఆయన అభిప్రాయపడ్డారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) లాంటి కొత్త ఆవిష్కరణలతో అత్యుత్తమ ఫలితాలను సాధించేందుకు అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఏఐ ఫలాలు ప్రతి ఒక్కరికి, ప్రతిచోటుకు చేరేలా చేయాల్సిన బాధ్యత మనపై ఉందని సుందర్ పిచాయ్ పేర్కొన్నారు.




## 8 కాదు 11 విమానాలు కూలాయ్

- భారత్-పాకిస్థాన్ యుద్ధంపై లెక్క మార్చిన ట్రంప్
- భారత్-పాకిస్థాన్ యుద్ధాన్ని తానే ఆపినట్లు మరోసారి ప్రకటన

వివరాలు-6లో

## ఏఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ వినూత్న నిరసన

- 'చొక్కాలు విప్పి' యూత్ కాంగ్రెస్ నేతల పరేడ్
- ప్రధాని మోదీపై ధ్వజమెత్తిన రాహుల్, ఖర్గే
- యూత్ కాంగ్రెస్ 'అర్ధనగ్న' ప్రదర్శనపై బీజేపీ తీవ్ర ఆగ్రహం





6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## 160 గిగావాట్ల పునరుత్పాదక
# విద్యుత్ ఉత్పత్తే లక్ష్యం

- దేశంలో తొలిసారి ట్రూ డౌన్ చేసిన ఘనత కూటమిదే
- జెన్‌కో నుంచి రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి
- విద్యుత్ కొనుగోళ్లు తగ్గించి రూ.890 కోట్లు ఆదా చేశాం
- 20 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత విద్యుత్ : ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



2 లో

ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా 160 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. అసెంబ్లీలో బడ్జెట్పై జరిగిన చర్చలో మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... రాష్ట్ర విద్యుత్ రంగాన్ని దీర్ఘకాలిక స్థిరత్వం, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి, వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు విద్యుత్ రంగమే మూల స్తంభమని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అసెంబ్లీలో పేర్కొన్నారు. దేశంలో విద్యుత్ సంస్కరణలకు నాంది పలికిన నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని తెలిపారు.

## అమరావతిలో ప్రపంచస్థాయి
# స్టేట్ సెంట్రల్ లైబ్రరీ


- చరిత్ర, సంస్కృతికి ప్రతీకగా జ్ఞాన కేంద్రం నిర్మాణం
- 15 లక్షల పుస్తకాలతో ఆధునిక వసతులు, ఆర్కైవ్స్,ఆడిటోరియం
- ఎఫ్ఎల్ఎన్, లీప్ యాప్, ఏఐ ట్యూటర్ అమలుపై దృష్టి
- విద్యా సంస్కరణలపై విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సమీక్ష



2 లో

ప్రజా రాజధాని అమరావతిలో నిర్మించబోయే స్టేట్ సెంట్రల్ లైబ్రరీ ఆంధ్రప్రదేశ్ చరిత్ర, సంస్కృతికి చిహ్నంగా నిలవాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లిలోని తన నివాసంలో పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. అమరావతిలో నిర్మాణానికి సిద్ధమవుతున్న స్టేట్ సెంట్రల్ లైబ్రరీ భవన నమూనాను పరిశీలించిన మంత్రి, నిపుణులు రూపొందించిన డిజైన్ వీడియోను వీక్షించి పలు సూచనలు చేశారు. ప్రపంచస్థాయి ప్రమాణాలు, ఆధునిక సాంకేతిక వసతులతో లైబ్రరీని సమగ్ర జ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు.

## అంతా ఇంతే!




' హైటెక్ సిటీ ' లాగా ' ఏఐ సిటీ ' కట్టిస్తారా సార్ !

## రిటైర్ అవుతారా?
# రిటర్న్ అవుతారా?

- మళ్లీ రాజ్యసభ ఎన్నికల బరిలోకి శరద్ పవార్?
- వరుసగా మూడోసారీ పెద్దల సభకు?
- ఆయనకే ఛాన్స్ ఇవ్వాలనే యోచనలో ఎంవీఏ కూటమి
- వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్‌లోని ఓ వర్గం




6 లో

మహారాష్ట్ర రాజకీయాల్లో మరో కీలక పరిణామం జరగబోతోందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. లేదు లేదు, కాదు కాదు అంటూనే రాజ్యసభ ఎన్నికల బరిలోకి దిగేందుకు ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ రెడీ అవుతున్నారనే టాక్ వినిపిస్తోంది. రాష్ట్ర రాజకీయాల్లో విస్తృతమైన పరిచయాలతో పాటు సుదీర్ఘ అనుభవం, జాతీయ స్థాయిలో పేరు కలిగిన 85 ఏళ్ల శరద్ పవార్‌ను రాజ్యసభకు పంపాలని యోచిస్తోంది.

## రెవెన్యూ వ్యవస్థలో
# సమగ్ర సంస్కరణలు

- బ్లాక్ చైన్ టెక్నాలజీతో భూ రికార్డులకు భద్రత
- బడ్జెట్‌లో రూ.3,867.53 కోట్ల కేటాయింపు
- రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్



2 లో

రాష్ట్రంలో ప్రజల ఆస్తుల రక్షణే ప్రధాన ధ్యేయంగా రెవెన్యూ వ్యవస్థలో విస్తృత సంస్కరణలు చేపడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. శాసనసభలో శుక్రవారం రెవెన్యూ, రిజిస్ట్రేషన్ ఃఅ స్టాంప్స్, విపత్తు నిర్వహణ శాఖలకు సంబంధించిన రూ.3,867.53 కోట్ల బడ్జెట్ కేటాయింపులను ప్రతిపాదించారు. ఈ సందర్భంగా బడ్జెట్ కేటాయింపులపై జరిగిన చర్చలో మంత్రి అనగాని మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన పాపాలను ఇప్పటికీ కడుగుతూ ఉన్నామని చెప్పారు.

## ఏపీలో క్రైమ్ రేటు 6 శాతం తగ్గింది

- సైబర్ నేరాల నియంత్రణకు చర్యలు
- గత ప్రభుత్వంలో మహిళలు బయటకు రావడానికి భయపడేవాళ్లు
- కూటమి ప్రభుత్వం మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది
- తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు గీత దాటితే కటకటాలే : హోం మంత్రి అనిత



2 లో

## స్థానిక సంస్థల ఎన్నికల్లో
# బీసీలకు 34శాతం రిజర్వేషన్లు



2 లో

### బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

ఏపీలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పనయే కూటమి ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు.




# ఏపీలో ఏఐ, క్వాంటం ఎకో సిస్టం కోసం ఒప్పందాలు

- క్వాంటం-ఏఐ రంగంలో నైపుణ్య శిక్షణ-మౌలిక సదుపాయాల కల్పనపై 7 ఎంఓయులు
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ సీఎం చంద్రబాబు సమక్షంలో వివిధ సంస్థలతో ఒప్పందాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ ను భవిష్యత్ టెక్నాలజీ రంగంలో ఛాంపియన్ గా నిలిపేలా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. అమరావతిని క్వాంటం వ్యాలీగా అభివృద్ధి చేసే ప్రక్రియలో భాగంగా అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేసింది. ఈ క్రమంలో ఢిల్లీలోని భారత మండపంలో జరుగుతున్న ఇండియా-ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ లో రాష్ట్ర ప్రభుత్వం ఏడు ఒప్పందాలు కుదుర్చుకుంది. ఐబీఎం సహా వివిధ ప్రముఖ సంస్థలతో కుదుర్చుకున్న ఈ ఒప్పందాలు సీఎం చంద్రబాబు సమక్షంలో కుదిరాయి. ఏపీలో క్వాంటం-ఏఐ రంగాల్లో నైపుణ్యాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన దిశగా ఈ ఒప్పందాలు ఉపయోగపడనున్నాయి. ఏపీని క్వాంటం-ఏఐ హబ్ గా తీర్చిదిద్దడం అమరావతిలోని క్వాంటం వ్యాలీకి జాతీయ, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తేవడానికి, ఏపీలో ఏఐ-క్వాంటం ఎకో సిస్టం పెంపొందించడానికి బాటలు వేసేలా ఈ ఏడు ఎంఓయులను ప్రభుత్వం కుదుర్చుకుంది. అలాగే భవిష్యత్ టెక్నాలజీని అందిపుచ్చుకునేలా విద్యార్థులు, యువతకు ఏఐ-క్వాంటం రంగాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. ప్రభుత్వ శాఖల్లో ఏఐ-క్వాంటం వినియోగం, టెక్నాలజీ ద్వారా ప్రజలకు సేవలను సులభతరం చేయడం వంటి అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించింది.

సీఎం చంద్రబాబు సమక్షంలో కుదుర్చుకున్న 7 ఒప్పందాల వివరాలు:

మొదటి ఒప్పందం :క్వాంటం, ఏఐలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసేందుకు యూనైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ కంప్యూటింగ్ సెంటర్ తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. అమరావతి క్వాంటం వ్యాలీలో ఈ ఏడాది చివరి నాటికి ఏఐ క్వాంటం ఎక్స లెన్స్ సెంటర్ ఏర్పాటు చేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని ఎంఓయులో పేర్కొన్నారు. ఏఐ-క్వాంటం డిజిటల్ ఎంబసీగా సెంటర్ ఆఫ్ ఎక్స లెన్స్ ను తీర్చిదిద్దేలా ప్రణాళికలు రూపొందించేలా ఈ ఎంఒయూ ఉపకరించనుంది. రాష్ట్ర ప్రభుత్వంతో జరిగిన ఒప్పందం కార్యక్రమానికి యూఎన్ఐసీసీ డైరెక్టర్ సమీర్ చౌహాన్ సహా ఆ సంస్థ ప్రతినిధులు హాజరయ్యారు.

రెండవ ఒప్పందం : క్వాంటం, ఏఐ, సైబర్ సెక్యూరిటీలో రాష్ట్రంలోని 1 లక్ష మంది యువతకు శిక్షణ ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం ఐబీఎంతో ఎంఓయూ చేసుకుంది. ఐబీఎం గ్లోబల్ డిజిటల్ లెర్నింగ్ ప్లాట్ ఫాం ద్వారా ఐటీ పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చేలా ఐబీఎం అంగీకరించింది. భారత్ లో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా టెక్ వర్క్ ఫోర్సును సిద్ధం చేసుకునే లక్ష్యాల్లో భాగంగా ఐబీఎం శిక్షణా కార్యక్రమాన్ని రూపొందించింది. ఒప్పందం కార్యక్రమానికి ఐబీఎం ఇండియా ఎండీ సందీప్ పటేల్, ఆ సంస్థ దక్షిణాసియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కిషోర్ బాలాజీ, ఐబీఎం రీసెర్చ్ లాబ్స్ డైరెక్టర్ అమిత్ సింఘీ తదితరులు హాజరయ్యారు.

మూడవ ఒప్పందం : ఏపీలో క్వాంటం ఏఐ యూనివర్సిటీ ఏర్పాటుపై నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. దక్షిణ భారతదేశంలో మొట్ట మొదటి ఏఐ, క్వాంటం డీమ్డ్ యూనివర్సిటీ క్యాంపస్ను ఏర్పాటు చేసేలా నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ ప్రణాళిక రూపొందించింది. మౌలిక సదుపాయాలకు కేంద్రం నిధులు కల్పించనుంది. అలాగే భూమి, క్వాంటం హార్డ్వేర్ ను రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చేలా ఒప్పందం కుదుర్చుకుంది. అమరావతిని క్వాంటం కంప్యూటింగ్ లో నేషనల్ హబ్ గా తీర్చిదిద్దేలా కార్యాచరణ రూపొందించారు. ఈ కార్యక్రమంలో నెట్ నిల్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మదన్ మోహన్ త్రిపాఠి, కంట్రోలర్ జనరల్ డాక్టర్ అలోక్ త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు.

నాల్గొవ ఒప్పందం :రాష్ట్ర స్థాయి ఏఐ టెక్ హబ్-5 లేయర్డ్ స్వదేశీ ఏఐ స్టాక్ నిర్మించేలా భారత్ జెన్-నెక్స్ జెన్-ఐబీఎంతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ప్రభుత్వంలోని వివిధ సంస్థలకు సేవలందించడంతోపాటు 22 భారతీయ భాషలను అనుసంధానించేలా ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేసేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందం కార్యక్రమంలో భారత్ జెన్ సీఈఓ హృషీకేశ్ మోహల్ బాల్, ప్రతినిధి రామకృష్ణన్ లు నెక్స్ జెన్ సీఈఓ రాజగోపాల్, ఐబీఎం రీసెర్చ్ ల్యాబ్స్ డైరెక్టర్ అమిత్ సింఘీ పాల్గొన్నారు.

ఐదవ ఒప్పందం : ఏపీలోని 50 ఉన్నతవిద్యా సంస్థల్లో ఏఐ, క్వాంటం టెక్నాలజీని బలోపేతం చేసేలా ఏఐ అకాడెమీ, ఏఐ శాండ్ బాక్స్ ఏర్పాటు చేసేందుకు కాలిబో ఏఐ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. గ్రాడ్యుయేట్లు, పీజీ విద్యార్థులకు అవగాహన కల్పించడం, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ కోసం ఏఐ శాండ్ బాక్స్-ఇన్నోవేషన్ ల్యాబ్స్ ఏర్పాటు చేసేలా ఎంఓయూ చేసుకున్నారు. ఏఐ ఇంటిగ్రేటెడ్ కరిక్యులమ్, నైపుణ్య శిక్షణ వంటి అంశాలపై ఫోకస్ పెట్టేలా కాలిబో సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం కుదుర్చుకుంది. ఈ ఎంఓయూ కార్యక్రమంలో రాజ్ వట్టికూటి, అరబిందో సాహూ, విపుల్ వలంజీ, పింటో జోయ్సన్, జోహన్నెస్ ష్రోడర్ తదితరులు పాల్గొన్నారు.



ఆరవ ఒప్పందం :అమరావతి క్వాంటం వ్యాలీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసేలా వైజర్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ ఏడాది చివరి నాటికి 3.50 లక్షల మంది ఏఐ-క్వాంటం లెర్నర్లు, 2027 నాటికి 6 లక్షల మందిని సిద్ధం చేసేలా ఈ ఒప్పందం ఉంది. ఈ ఎంఓయూలో క్వాంటం సొల్యూషన్స్ హెడ్ వర్ధన్ సెహగల్, రాజ్ వట్టికూటి బృందం పాల్గొంది.

ఏడవ ఒప్పందం : ఏపీలో ఏఐ ట్యూటర్ ఏర్పాటు అంశంపై ఐఐటీ మద్రాస్ తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ట్యూటర్ ను అందుబాటులోకి తీసుకువచ్చేలా ఎంఓయూ కుదిరింది. ఈ కార్యక్రమంలో ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కామ కోటి, ప్రొఫెసర్ మితేష్ పాల్గొన్నారు.

### ఆల్ ఇండియా పోలీస్ సౌత్ జోన్ టి

## 20 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**గౌరవ వందనం స్వీకరించిన హోంమంత్రి అనిత**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది మంగళగిరి 6వ బెటాలియన్ ఏపీ ఎస్ పీ లో రెండవ ఆల్ ఇండియా పోలీస్ సౌత్ జోన్ టి20 క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఐజీపీ స్పోర్ట్స్ కే.వి. మోహన్ రావు, డీఐజీ వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ కేకేఎన్ అనుబు రాజన్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన పోలీసు జట్లు ఈ టోర్నమెంట్లో పాల్గొంటున్నాయి. సుమారు ఆరు రాష్ట్రాల నుంచి మొత్తం 10 జట్లు పోటీ పడుతున్నాయి.ప్రారంభ కార్యక్రమంలో హోం మంత్రి అనిత పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం టి20 టోర్నమెంట్ను ప్రారంభించారు. ఈ మ్యాచులు ఐదు రోజుల పాటు మూలపాడు గ్రౌండ్లో జరగనున్నాయి. ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, పోలీసులు అనునిత్యం ప్రజా భద్రత కోసం 24 గంటలు విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి క్రీడా కార్యక్రమాలు పోలీసుల్లో ఐక్యతను పెంపొందించడమే కాకుండా, శారీరక-మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని తెలిపారు. క్రీడల్లో పాల్గొనడం ముఖ్యం గాని గెలుపు మాత్రమే లక్ష్యం కాదని ఆమె స్పష్టం చేశారు. అమరావతి ప్రజల రాజధాని అని, దానిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో దోహదపడతాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనితను పోలీసులు ఘనంగా సత్కరించారు.

## అమరావతిలో ప్రపంచస్థాయి స్టేట్ సెంట్రల్ లైబ్రరీ

- చరిత్ర, సంస్కృతికి ప్రతీకగా జ్ఞాన కేంద్రం నిర్మాణం
- 15 లక్షల పుస్తకాలతో ఆధునిక వసతులు, ఆర్కైవ్స్,ఆడిటోరియం
- ఎఫ్ ఎల్ ఎన్, లీప్ యాప్, ఏఐ ట్యూటర్ అమలుపై దృష్టి
- విద్యా సంస్కరణలపై విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సమీక్ష



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ప్రజా రాజధాని అమరావతిలో నిర్మించబోయే స్టేట్ సెంట్రల్ లైబ్రరీ ఆంధ్రప్రదేశ్ చరిత్ర, సంస్కృతికి చిహ్నంగా నిలవాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లిలోని తన నివాసంలో పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. అమరావతిలో నిర్మాణానికి సిద్ధమవుతున్న స్టేట్ సెంట్రల్ లైబ్రరీ భవన నమూనాను పరిశీలించిన మంత్రి, నిపుణులు రూపొందించిన డిజైన్ వీడియోను వీక్షించి పలు సూచనలు చేశారు. ప్రపంచస్థాయి ప్రమాణాలు, ఆధునిక సాంకేతిక వసతులతో లైబ్రరీని సమగ్ర జ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు.మన ఘన చరిత్ర, వారసత్వానికి ప్రతీకగా నిలిచేలా నిర్మాణ రూపకల్పన ఉండాలని, ప్రజల ఆశయాలు,ఆకాంక్షలను ప్రతిబింబించేలా డిజైన్ చేయాలని సూచించారు. 15 లక్షలకు పైగా పుస్తకాలు అందుబాటులో ఉండేలా, ఆర్కైవ్స్ విభాగం, ఆధునిక ఆడిటోరియం, డిజిటల్ లెర్నింగ్ జోన్లతో సమగ్ర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. విద్యార్థుల సమగ్ర వికాసానికి దోహదపడే విధంగా లైబ్రరీ ఎకోసిస్టంను అభివృద్ధి చేయాలని, అన్ని వర్గాల ప్రజలు అనుసంధానం కావాలన్నారు.విద్యా అంశాలపై విస్తృత చర్చ సమీక్షలో పదో తరగతి పరీక్షల నిర్వహణ, అభ్యసన సామర్థ్యాల పెంపు, ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్ అమలుతీరు, క్లిక్కర్ వీడియోల వినియోగం, పదో తరగతి విద్యార్థుల కోసం వంద రోజుల ప్రణాళికపై చర్చించారు. విద్యార్థుల హాజరు, మార్కుల వివరాల కోసం ప్రవేశపెట్టిన లీప్ యాప్ను తల్లిదండ్రులు ఎంత మేరకు వినియోగిస్తున్నారో మంత్రి ఆరా తీశారు. మరింత అవగాహన కల్పించే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ట్యూటర్ వినియోగం, నిడమర్రు పాఠశాల అభివృద్ధి పనులు, పదో తరగతి జవాబుపత్రాల మూల్యాంకనం, డీఎస్సీ వంటి అంశాలపై కూడా సమావేశంలో చర్చ జరిగింది.సమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య కమిషనర్ వి.విజయరామరాజు, సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, పబ్లిక్ లైబ్రరీస్ డైరెక్టర్ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.


## సీఎం నారా చంద్రబాబు నాయుడు విజన్‌తో

- పోలీసు వ్యవస్థ బలోపేతం
- కనిగిరి ఎమ్మెల్యే డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన పోలీసు వ్యవస్థను ప్రస్తుత కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా బలోపేతం చేస్తోందని కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. అసెంబ్లీలో 2026-27 హోం శాఖ బడ్జెట్ పై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన, సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పోలీసు శాఖకు ప్రత్యేక ప్రాధాన్యం లభిస్తోందన్నారు. 2025-26 బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదిక ప్రకారం దేశవ్యాప్తంగా ఉన్న నిధుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్కు రావడం సీఎం బ్రాండ్ ఇమేజ్ వల్లే సాధ్యమైందని హర్షం వ్యక్తం చేశారు.పోలీసులకు కొత్త వాహనాల కొనుగోలు శుభపరిణామమని పేర్కొంటూ, గతంలో పాత లేదా ప్రైవేట్ వాహనాలతో ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితి మారుతోందన్నారు. అత్యవసర సమయంలో ముందుగా స్పందించాల్సిన పోలీసులకు తగిన సదుపాయాలు కల్పించడం ప్రభుత్వం బాధ్యతగా తీసుకుందని చెప్పారు.సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి జిల్లా లేదా నియోజకవర్గంలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఓటీపీ మోసాల ద్వారా టీచర్లు, రిటైర్డ్ ఉద్యోగులు వంటి అమాయకులను లక్ష్యంగా చేసుకుని డబ్బులు దోచుకుంటున్నారని, వీటిని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు అవసరమన్నారు.క్రికెట్ బెట్టింగ్, గంజాయి వంటి సామాజిక సమస్యలపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. యాంటీ నార్కోటిక్స్ టాస్క్ఫోర్స్ (ఈగల్ టీం) కృషితో గంజాయి వినియోగం 90 శాతం తగ్గిందని, మిగిలిన భాగాన్ని కూడా పూర్తిగా నివారించాలని కోరారు.ఫోరెన్సిక్ ల్యాబ్ల సంఖ్య పెంచితే కేసుల విచారణ వేగవంతమవుతుందని, డీఎన్ఏ పరిశోధనలో రాష్ట్రానికి నేషనల్ అవార్డు రావడం గర్వకారణమన్నారు. అలాగే డిజాస్టర్ మేనేజ్మెంట్లో కమాండ్ కంట్రోల్ సెంటర్, డ్రోన్ల వినియోగం, టెక్నాలజీతో మెరుగైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఆగస్టు నెలలో నమోదైన 1,065 మిస్సింగ్ కేసుల్లో 670 కేసులను టెక్నాలజీ సహాయంతో ట్రేస్ చేయడం పోలీసుల సామర్థ్యాన్ని చూపిస్తోందన్నారు.జైళ్లలో ఖైదీలకు సైకియాట్రిస్ట్ల ద్వారా కౌన్సెలింగ్ ఏర్పాటు చేయాలని సూచిస్తూ, శిక్ష అనుభవించిన వారు సమాజంలో మార్పుతో తిరిగి కలవాలని అన్నారు. జైలు నుంచి వచ్చిన తర్వాత ఘనంగా స్వాగతాలు నిర్వహించడం వంటి చర్యలు తగవని అభిప్రాయపడ్డారు.పోలీసు సిబ్బంది కొరతను దృష్టిలో ఉంచుకుని రూ.20 లక్షల నుంచి రూ.40 లక్షలకు పెంచడం అభినందనీయమన్నారు.

## 160 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తే లక్ష్యం

- దేశంలో తొలిసారి ట్రూ డౌన్ చేసిన ఘనత కూటమిదే
- జెన్‌కో నుంచి రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి
- విద్యుత్ కొనుగోళ్లు తగ్గించి రూ.890 కోట్లు ఆదా చేశాం
- 20 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత విద్యుత్
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా 160 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళుతుందని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. అసెంబ్లీలో బడ్జెట్పై జరిగిన చర్చలో మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... రాష్ట్ర విద్యుత్ రంగాన్ని దీర్ఘకాలిక స్థిరత్వం, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి, వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం చేశారు.

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు విద్యుత్ రంగమే మూల స్తంభమని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అసెంబ్లీలో పేర్కొన్నారు. దేశంలో విద్యుత్ సంస్కరణలకు నాంది పలికిన నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని తెలిపారు. ఆయన చేపట్టిన సంస్కరణల ఫలితంగానే సాంకేతిక రంగం అభివృద్ధి సాధ్యమైందన్నారు. 2014-19 కాలంలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా నిలిపామని, అదే సమయంలో పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని 7 గిగావాట్లకు పెంచిన ఘనత ఆ ప్రభుత్వానిదని చెప్పారు.

2019-24 మధ్య కాలంలో విద్యుత్ వ్యవస్థ తీవ్ర ఆర్థిక ఒత్తిడిలో పడిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విమర్శించారు. తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచి, ట్రూ-అప్ చార్జీల పేరిట సుమారు రూ.30 వేల కోట్ల భారం ప్రజలపై మోపారని ఆరోపించారు. ప్రస్తుతం అప్పుల్లో కూరుకుపోయిన విద్యుత్ వ్యవస్థను కూటమి ప్రభుత్వం గాడిలో పెడుతోందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో పునరుత్పాదక ఇంధన రంగంలో పెట్టుబడులు పెట్టిన పారిశ్రామికవేత్తలను వైసీపీ నాయకులు రాష్ట్రం నుంచి తరిమికొట్టారని పేర్కొన్నారు. దీనిని అర్థం చేసుకున్న ప్రజలు గత ఎన్నికల్లో వారికి 11 సీట్లతో సమాధానం చెప్పారని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలతో పోల్చితే ఆంధ్రప్రదేశ్ 21,457 మెగావాట్ల ఇన్స్టాల్డ్ కెపాసిటీతో ముందు వరుసలో ఉందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. అందులో 37 శాతం పునరుత్పాదక ఇంధన వనరుల నుంచే ఉత్పత్తి అవుతోందన్నారు. ఇటీవల ఏపీజెన్కో 6 వేల మెగావాట్ల ఉత్పత్తితో రికార్డు స్థాయి సాధించిందని పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తి రికార్డు స్థాయిలో పెరగడంతో దేశంలో తొలిసారిగా 13 పైసలు ట్రూ డౌన్ చేసి వినియోగదారులకు ఉపశమనం కల్పించామని చెప్పారు. యూనిట్ కొనుగోలు ధరను రూ.7.71 నుంచి రూ.6.35కు తగ్గించడం ద్వారా 2025--26 ఆర్థిక సంవత్సరంలో అదనంగా రూ.340 కోట్లు, 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.550 కోట్లు ఆదా సాధించామని వెల్లడించారు.

ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ బడ్జెట్లో రూ.13 వేల కోట్లు విద్యుత్ సబ్సిడీకి కేటాయించామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. 22 లక్షల మంది రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, వ్యవసాయ, అనుబంధ రంగాలకు రోజుకు 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పారు. అన్ని వర్గాల వినియోగదారులకు 24 గంటల నిరంతరాయ విద్యుత్ అందిస్తున్నామని వివరించారు. ఆక్వా రైతులకు యూనిట్కు రూ.1.50కే విద్యుత్ అందిస్తున్నామని, 20 లక్షల ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నామని తెలిపారు. చేనేత, దోభీ, సెలూన్లకు విద్యుత్ సబ్సిడీ అందిస్తున్నామని వివరించారు. ఏప్రిల్ 1 నుంచి హ్యాండ్లూమ్కు 200 యూనిట్లు, పవర్ లూమ్కు 500 యూనిట్లు ఉచితంగా అందిస్తామని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం సబ్సిడీతో పీఎం సూర్యఘర్ పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు.ఏపీ ట్రాన్స్కో ద్వారా గ్రిడ్ ను బలోపేతం చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి చెప్పారు. రాష్ట్రంలో 378 ఈహెచ్టీ సబ్ స్టేషన్లు, 71,549 ఎంవిఏ సామర్థ్యం, 33,000 కి.మీ పైగా ట్రాన్స్మిషన్ లైన్లు ఉన్నాయని వివరించారు. 950 సర్క్యూట్ కిలోమీటర్ల లైన్ల చార్జింగ్ ద్వారా గ్రిడ్ కనెక్టివిటీ మెరుగుపడిందని తెలిపారు. 2000 మెగావాట్ సామర్థ్యంతో బ్యాటరీ ఎనర్జీ నిల్వ వ్యవస్థ ప్రాజెక్టుకు అనుమతి లభించిందని, దేశంలోనే అత్యల్ప టారిఫ్తో ఇది అమలు అవుతోందని పేర్కొన్నారు. విద్యుత్ రంగాన్ని సమగ్రంగా పునరుద్ధరిస్తూ, పునరుత్పాదక ఇంధన విస్తరణతో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో

- బీసీలకు 34శాతం రిజర్వేషన్లు
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి ఏపీలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పనయే కూటమి ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. ఏ సభ్య కమిషన్గా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రాను నియమించినట్లు తెలిపారు. వైసీపీ బీసీల రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గిస్తే కూటమి ప్రభుత్వం 34 శాతానికి పెంచాలని నిర్ణయించింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. దీనిలో భాగంగానే మాజీ ఐఎఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏక సభ్య డెడికేటెడ్ కమిషన్ నియమించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 24 శాతానికే పరిమితం చేసిందన్నారు. దీనివల్ల బీసీలు ఎన్నో పదవులు కోల్పోయారన్నారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ఎన్నికల్లో బీసీలకు ఇచ్చిన హామీని నెరవేర్చడానికి తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. దీనిలో భాగంగా దీనిలో భాగంగానే మాజీ ఐఎఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏక సభ్య డెడికేటెడ్ కమిషన్ నియమించిందన్నారు. ఈ కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయనున్నామని చెప్పారు.

బీసీలకు ద్రోహం చేసిన వైసీపీ'నా బీసీలు అంటూ వెనుకబడిన కులాలకు వైసీపీ ప్రభుత్వం తీవ్ర ద్రోహం చేసింది. స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 24 శాతానికి కోత విధించి, సమాజంలో సగభాగమైన వెనుకబడి వర్గాల వారిని రాజ్యాధికారానికి దూరం చేశారు' అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఆది నుంచి బీసీల పక్షపాతి అని తెలిపారు. బీసీలకు జరిగిన ద్రోహాన్ని గుర్తించి, అధికారంలోకి రాగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలకు 34 శాతం రిజర్వేషన్లు అందజేస్తామని అప్పట్లో హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల కోసం రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏక సభ్య డెడికేటెడ్ కమిషన్ను నియమించారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు.రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్తో బీసీలకు మేలు ఏపీలో ఎస్సీ వర్గీకరణంపై నియమించిన ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా విజయవంతమైన పాత్ర పోషించిందని గత ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 24 శాతానికే పరిమితం చేసిందన్నారు. రాజీవ్ రంజాన్ మిశ్రా సమర్థత గుర్తించిన సీఎం చంద్రబాబునాయుడు... ఆయన నేతృత్వంలో డెడికేటెట్



కమిషన్ ఏర్పాటు చేశారన్నారు. ఈ కమిషన్ బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలకు మేలు చేసేలా నిర్ణయం తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు. రాజీవ్ రంజన్ మిశ్రా ఏక సభ్య డెడికేటెడ్ కమిషన్ నియమించినందుకు సీఎం చంద్రబాబుకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు. డెడికేటెట్ కమిషన్ నియామకంపై దీనివల్ల బీసీలు ఎన్నో పదవులు కోల్పోయారన్నారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ఎన్నికల్లో బీసీలకు ఇచ్చిన హామీని నెరవేర్చడానికి తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. దీనిలో భాగంగా దీనిలో భాగంగానే మాజీ ఐఎఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏక సభ్య డెడికేటెడ్ కమిషన్ నియమించిందన్నారు. ఈ కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయనున్నామని చెప్పారు.బీసీలకు ద్రోహం చేసిన వైసీపీ 'నా బీసీలు అంటూ వెనుకబడిన కులాలకు వైసీపీ ప్రభుత్వం తీవ్ర ద్రోహం చేసింది. స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 24 శాతానికి కోత విధించి, సమాజంలో సగభాగమైన వెనుకబడి వర్గాల వారిని రాజ్యాధికారానికి దూరం చేశారు' అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రాజీవ్ రంజాన్ మిశ్రా సమర్థత గుర్తించిన సీఎం చంద్రబాబునాయుడు... ఆయన నేతృత్వంలో డెడికేటెట్ కమిషన్ ఏర్పాటు చేశారన్నారు. ఈ కమిషన్ బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలకు మేలు చేసేలా నిర్ణయం తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు. రాజీవ్ రంజన్ మిశ్రా ఏక సభ్య డెడికేటెడ్ కమిషన్ నియమించినందుకు సీఎం చంద్రబాబుకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు. డెడికేటెట్ కమిషన్ నియామకంపై బీసీ సంఘాలు సైతం హర్షం వ్యక్తం చేశాయి. సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కు, మంత్రులు లోకేశ్, సవితకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రెవెన్యూ వ్యవస్థలో సమగ్ర సంస్కరణలు

- బ్లాక్ చైన్ టెక్నాలజీతో భూ రికార్డులకు భద్రత
- బడ్జెట్‌లో రూ.3,867.53 కోట్ల కేటాయింపు
- రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్




ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : రాష్ట్రంలో ప్రజల ఆస్తుల రక్షణే ప్రధాన ధ్యేయంగా రెవెన్యూ వ్యవస్థలో విస్తృత సంస్కరణలు చేపడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. శాసనసభలో శుక్రవారం రెవెన్యూ, రిజిస్ట్రేషన్ & స్టాంప్స్, విపత్తు నిర్వహణ శాఖలకు సంబంధించిన రూ.3,867.53 కోట్ల బడ్జెట్ కేటాయింపులను ప్రతిపాదించారు. ఈ సందర్భంగా బడ్జెట్ కేటాయింపులపై జరిగిన చర్చలో మంత్రి అనగాని మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన పాపాలను ఇప్పటికీ కడుగుతూ ఉన్నామని చెప్పారు. గత ప్రభుత్వ కాలంలో వైసీపీ నేతలు ప్రభుత్వ, ప్రజల భూములను కబళించారని అన్నారు. రీ సర్వే, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ను అడ్డం పెట్టుకొని లక్షా 75 వేల ఎకరాలను కాజేయాలని ప్రయత్నించారని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెవెన్యూ వ్యవస్థలో పూర్తి స్థాయి సంస్కరణలు తీసుకొచ్చి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తున్నామని చెప్పారు. సర్వే, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలను ఒకే డిజిటల్ వ్యవస్థలో కలిపి..ట్యాంపర్ చేయడానికి వీలులేకుండా బ్లాక్చైన్ టెక్నాలజీతో భూమి రికార్డులను భద్రంగా ఉంచుతున్నామన్నారు. పాత రెవెన్యూ రికార్డులను అత్యాధునిక టెక్నాలజీతో స్కాన్ చేసి, సురక్షిత మరియు శాశ్వత డిజిటల్ గుర్తింపుతో భద్రపరుస్తున్నామని, దీంతో ఫైల్ పోయింది అనే సమస్య ఉండదని, బ్లాక్ చైన్ టెక్నాలజీ ద్వారా లిటిగేషన్ సమస్యలను కూడా తగ్గుతాయని చెప్పారు. వెబ్ల్యాండ్లో ఉన్న పాత పొరపాట్లను సరిచేసే ప్రత్యేక కార్యక్రమం చేపట్టామని, దీని వల్ల విశ్వసనీయ, ఖచ్చితమైన, వివాదాలకు ఆస్కారం లేని భూ రికార్డులు సిద్ధమవుతాయని చెప్పారు. ప్రతి వారం జిల్లా స్థాయిలో రెవెన్యూ క్లినిక్స్ నిర్వహించి రెవెన్యూ అధికారులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి అక్కడికక్కడే ప్రజల ఫిర్యాదులను వెంటనే పరిశీలించి పరిష్కరిస్తున్నామని చెప్పారు. కేసుల స్థితిని ఆన్లైన్లో తెలుసుకునేందుకు మరియు పర్యవేక్షించేందుకు ఆన్లైన్ రెవెన్యూ కోర్టు మేనేజ్మెంట్ సిస్టమ్ ప్రవేశపెట్టినట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి తన బొమ్మల పిచ్చితో తప్పులతో కూడిన నాసిరకం పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చారని విమర్శించారు. తమ ప్రభుత్వం మాత్రం పట్టాదార్ పాస్బుక్ ముద్రించే ముందు ఈకేవైసీ ద్వారా ప్రతి వ్యక్తి తన వివరాలను చెక్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని, పొరపాట్లు ఉంటే గ్రామానికే వచ్చి సరిచేస్తారని, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని అన్నారు. రీ-సర్వే చేసిన గ్రామాల్లో రాజముద్రతో 15 రకాల రక్షణ అంశాలతో కూడిన పొరపాట్లు లేని పట్టాదార్ పాస్బుక్ అందిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వ పాపాల కారణంగా పెరిగిపోయిన 22ఎ నిషేధిత జాబితా భూముల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని చెప్పారు. 22ఎ జాబితా నుండి ప్రయివేట్ భూముల తొలగింపు సరళతరం చేసేలా అధికారాల బదలాయింపు చేశామన్నారు. ఈ జాబితా నుండి ప్రయివేట్ భూములు తొలగించే అధికారం ఆర్డీవోలకు అప్పగించామన్నారు. ఒక వేళ ఏదైనా భూమిని 22ఎ జాబితాలో చేర్చాలంటే ఆ పట్టాదారునికి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా గానీ, ఈ కేవైసీ ద్వారా గానీ నోటీసులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. ఆ తర్వాత కచ్చితమైన విచారణ చేసి సరైన కారణాలతో ఉత్తర్వులు ఇవ్వాలని చెప్పారు. తాను అధికారులతో ప్రత్యేక సమావేశాలు పెట్టి జిల్లాల్లో ప్రత్యేక డ్రైవ్ లు పెట్టి సామాన్యులకు నష్టం లేకుండా 22ఎ భూముల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. పదేళ్లకు పూర్వం అసైన్ చేసిన ఇంటి స్థలాలన్నింటికీ కన్వేయన్స్ డీడీలు ఇస్తామని, ఇక వాటిపై వారికి పూర్తి హక్కులు లభిస్తాయని చెప్పారు. ఇనాం భూములపై జీవోఎం త్వరలోనే పరిష్కారాన్ని చూపుతుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

## ఏపీలో క్రైమ్ రేటు 6 శాతం తగ్గింది

- సైబర్ నేరాల నియంత్రణ కు చర్యలు
- గత ప్రభుత్వంలో మహిళలు బయటకు రావడానికి భయపడేవాళ్లు
- కూటమి ప్రభుత్వం మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది
- తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు.గీత దాటితే కటకటాలే...హోం మంత్రి అనిత.

ఏపీ స్టేట్ బ్యూరో,అమరావతి ఏపీలో వైసీపీ ప్రభుత్వంతో పోలిస్తే కూటమి నాయకత్వంలో క్రైమ్ రేటు 6 శాతం తగ్గిందని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. హోంశాఖ బడ్జెట్ డిమాండ్ ను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సందర్భంగా ఆమె మాట్లాడారు. సైబర్ నేరాల నియంత్రణకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. వైసీపీ కార్యకర్తలు రప్పా రప్పా అంటూ రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోబోమని మంత్రి అనిత హెచ్చరించారు. రాష్ట్రాభివృద్ధికి లా అండ్ ఆర్డర్ చాలా ముఖ్యమని, అది లేకనే గత ప్రభుత్వంలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదన్నారు.కూటమి ప్రభుత్వ హయాంలో లా అండ్ ఆర్డర్ చక్కగా పనిచేయడం వల్లే క్రైమ్ రేట్ తగ్గిందన్నారు. అందుకే దేశంలోనే ఎక్కువ పెట్టుబడులు సాధించిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని చెప్పారు. గత ప్రభుత్వ పాలనలో మహిళలు బయటకు రావడానికి కూడా భయపడేవాళ్లు అని, చట్టబద్ధత లేని దిశా యాప్ పేరుతో ప్రజలను మోసం చేశారన్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి పాలనలో కూటమి ప్రభుత్వం మహిళల రక్షణకు కట్టుబడి ఉందన్నారు.




## ఆర్టీసీ విసి, ఎండీగా
# ఎన్. బాల సుబ్రహ్మణ్యం బాధ్యతల స్వీకరణ

- సేవల సామర్థ్య వృద్ధి, ఆర్థిక స్థిరత్వం సాధనపై ప్రత్యేక దృష్టి
- పర్యావరణ హితమైన ఎలక్ట్రిక్ బస్సుల ప్రవేశానికి ప్రత్యేక కృషి

ప్రయాణీకుల భద్రత, మెరుగైన సేవలే లక్ష్యమని వెల్లడి



విజయవాడః ఏపీ రాష్ట్ర రోడ్డు రావాణా సంస్థ వైస్ ఛైర్మన్ ఉమేనేజింగ్ డైరెక్టర్గా ఎన్. బాల సుబ్రహ్మణ్యం, ఐ.పి.ఎస్. ఈరోజు ఆర్టీసీ ప్రధాన కార్యాలయం, ఆర్టీసీ హౌస్ లోని తన ఛాంబర్ లో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.వైస్ ఛైర్మన్ ఉమేనేజింగ్ డైరెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎన్.బాల సుబ్రహ్మణ్యం, ఐ.పి.ఎస్. మాట్లాడుతూ, ప్రయాణికుల భద్రత, సమయపాలన, పరిశుభ్రత, సేవల మెరుగుదలకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా పని చేస్తామని పేర్కొన్నారు. పర్యావరణ హితమైన ఎలక్ట్రిక్ బస్సుల ప్రవేశం, సేవల సామర్థ్య వృద్ధి, ఆర్థిక స్థిరత్వం సాధనపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు.

సంస్థ అభివృద్ధికి అధికారులు, ఉద్యోగులు అందరూ క్రమశిక్షణతో, అంకితభావంతో కలిసి పనిచేయాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(అడ్మిన్) కె.ఎస్. బ్రహ్మానంద రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఆపరేషన్స్) ఏ. అప్పల రాజు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఇంజినీరింగ్) జి.వి.రవి వర్మ, చీఫ్ పర్సనల్ మేనేజర్ వి. శ్రీధర్, ఉన్నతాధికారులు, అధికారులు, సూపర్వైజర్లు, వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు, ఉద్యోగులు పలువురుపాల్గొన్నారు.


# 26న సీఆర్డీఏ జాబ్ మేళా



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ, ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సమన్వయంతో అమరావతి, తుళ్లూరులోని స్కిల్ హబ్ కార్యాలయంలో సీఆర్డీఏ జాబ్ మేళాను నిర్వహిస్తోందని ఆ సంస్థ ఒక ప్రకటనలో వివరించింది. రాజధాని ప్రాంతంలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. ఈ జాబ్ మేళా ఈ నెల 26వ తేదీన ఉదయం 10 గంటల నుండి తుళ్లూరులోని స్కిల్ హబ్ కార్యాలయంలో జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సాండ్‌స్పేస్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, మాస్‌కాఫ్ టెక్నాలజీస్, ఎకోమాక్ కన్‌స్ట్రక్షన్ కెమికల్ మాన్యుఫ్యాక్చరర్, ఎస్ బీ ఐ కార్డ్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎల్ ఎం ఎస్ కార్పొరేట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్(టాటా ఎలక్ట్రానిక్స్), క్వెస్ కార్ప్ లిమిటెడ్ వంటి సంస్థలు పాల్గొంటున్నాయి. ఈ జాబ్ మేళా ద్వారా ఐటీ, డిజిటల్ మార్కెటింగ్, కన్‌స్ట్రక్షన్, బ్యాంకింగ్, ఎలక్ట్రానిక్స్ తయారీ, టెక్నికల్ ఫీల్డ్ సర్వీసెస్ వంటి విభాగాల్లో 500కు పైగా ఉద్యోగాలను భర్తీ చేయడం జరుగుతుంది. జాబ్ మేళాలో కింది పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుంది: జావా ఫుల్ స్టాక్ డెవలపర్, డిజిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, రియాక్ట్ నేటివ్ డెవలపర్, ఙాూూ ప్రొఫెషనల్స్, మార్కెటింగ్ ఉ సేల్స్ ఎగ్జిక్యూటివ్, ఫ్యాక్టరీ సూపర్‌వైజర్, క్వాలిటీ కంట్రోల్ సిబ్బంది, బ్రాంచ్ రిలేషన్‌షిప్ ఎగ్జిక్యూటివ్, టీం లీడర్లు, టెలికాలర్లు, రిలేషన్‌షిప్ మేనేజర్, బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్, జూనియర్ టెక్నీషియన్, ఎలక్ట్రిసిటీ మీటర్ ఇన్‌స్టాలర్ మొదలైనవి. 10వ తరగతి, ఐటీఐ, డిప్లొమా, ఇంటర్, డిగ్రీ, బీటెక్ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చు. ఫ్రెషర్స్ ఉ ఉద్యోగ అనుభవం ఉన్నవారికి సైతం అవకాశాలు ఉన్నాయి. జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులు విజయవాడ, అమరావతి, గుంటూరు, మంగళగిరి, విశాఖపట్నం, హోసూరు, తమిళనాడు తదితర ప్రాంతాలలో పనిచేయాల్సి ఉంటుంది.ఆసక్తి ఉన్న అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ముందుగా నమోదు చేసుకుని, తమ విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్ తదితర గుర్తింపు పత్రాలు, బయోడేటాతో జాబ్ మేళాకు హాజరుకావాలి. పూర్తి వివరాల కోసం తమ గ్రామంలోని జ=ణూ ఫెసిలిటేటర్‌ను సంప్రదించవచ్చు లేదా శ్రీకర్ 9963425999 నంబర్‌కు కాల్ చేయవచ్చు. అమరావతి ఉ పరిసర ప్రాంత యువతకు ఉపాధి యువతకు వారి నైపుణ్యాల ఆధారంగా కల్పించేందుకు ఈ జాబ్ మేళాలను నిర్వహించడం జరుగుతోంది.

# ఎమ్మెల్సీ అనంతబాబుకు సుప్రీం షాక్

- పోలీసులూకుమ్మక్కు..!
- డీజీపీపై ఘాటుగా వ్యాఖ్యలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఏపీలో సొంతకారు డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు శుక్రవారం సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అనంతబాబు డ్రైవర్ హత్య కేసులో ఆయనపై దాఖలైన ఓ పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ముఖ్యంగా పోలీసులు అనంతబాబుతో కుమ్మక్కయ్యారని ఆరోపించింది. అదే సమయంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో సదరు పోలీసులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీసింది. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు ప్రధాన నిందితుడిగా ఉన్న ఈ హత్య కేసులో ఆయన పాత్రపై తగిన ఆధారాలు ఉన్నా పోలీసులు ఆయనతో కుమ్మక్కై డిఫాల్ట్ బెయిల్ వచ్చేలా ఛార్జిషీట్ దాఖలు చేయడంపై సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం తీవ్ర అభ్యంతరం తెలిపింది. అప్పట్లో పోలీసులు ఆయనతో కుమ్మక్కైనట్లు అర్థమవుతోందని వ్యాఖ్యానించింది. అప్పట్లో తప్పు చేసిన పోలీసులపై ప్రస్తుత ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ధర్మాసనం నిలదీసింది. డీజీపీ, ఎస్పీలు ఏం చేస్తున్నారని అడిగింది. దర్యాప్తు చేయడం రాకపోతే సీబీఐకి ఈ కేసు అప్పగించాల్సి వస్తుందని హెచ్చరించింది. అనంతబాబు కేసులో ప్రస్తుతం ట్రయల్ కోర్టులో జరుగుతున్న విచారణను రోజువారీ జరిగేలా చూడాలని ఏపీ హైకోర్టును సుప్రీంకోర్టు ఆదేశించింది. అలాగే ఈ కేసు విచారణకు మార్చి 31లోగా సీనియర్ న్యాయాధికారిని నియమించాలని ఆదేశించింది. అలాగే హైకోర్టును ఈ కేసును స్వయంగా పర్యవేక్షించాలని, అలాగే ఈ కేసు విచారణకు అడ్డంకులు కలిగించవద్దని తెలిపింది. పరిస్థితి చూస్తుంటే ఇప్పటికీ పోలీసులు, నిందితుడు చెట్టపట్టాలేసుకుని తిరుగుతున్నట్లు ఉందని సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది.

# జనాభా లెక్కలలో జిల్లా ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులదే కీలకపాత్ర




- డిజిటల్ విధానంలో జనాభా సేకరణ.
- మున్సిపల్ కమిషనర్లకు ప్రత్యేక బాధ్యతలు
- రెండు రాష్ట్రాల్లో ఆశాజనకంగా అక్షరాస్యత శాతం
- రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా కార్యాలయ డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ డా.వివిఎల్ఎన్ శర్మ .

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి జనాభా లెక్కల సేకరణ విషయంలో జిల్లా ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులైన జిల్లా కలక్టర్లు కీలకపాత్ర పోషించాలని డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా డా.వివిఎల్ఎన్ శర్మ కోరారు. పై ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులతో రాష్ట్రస్థాయి సమావేశం శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో జరిగింది. ఈ సమావేశంలో జనాభా లెక్కల సేకరణ-2027 కు సంబంధించిన సన్నద్ధత అంశాలు,మాస్టర్ ట్రైనర్స్,ఫీల్డు ట్రైనర్ల ఖరారు,జిల్లా సెన్సస్ అధికారులు,చార్జి అధికారులకు శిక్షణ తదితర అంశాలపై చర్చించారు. ఈసమావేశంలో రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా కార్యాలయ డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ డా.వివిఎల్ఎన్ శర్మ మాట్లాడుతూ 2027లో నిర్వహించే జనాభా లెక్కల సేకరణ 16వది కాగా స్వాతంత్ర్యం వచ్చాక 8వది మరియు ప్రపంచంలోనే పురాతన మైన జనాభా లెక్కల సేకరణ అని పేర్కొన్నారు.రానున్న జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ రెండు దశల్లో జరుగుతుందని మొదటి దశ హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సస్(హెచ్ఎల్ఓ),రెండవ దశ పాపులేషన్ ఎన్యుమరేషన్ (పిఇ) జరుగుతుందని తెలిపారు.ఈసారి నిర్వహించే జనాభా లెక్కల సేకరణకు ఒక ప్రత్యేకత ఉందని మొట్టమొదటి సారిగా డిజిటల్ విధానంలో జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను చేపట్టడం జరుగుతుందని చెప్పారు.ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు సంబంధించి క్షేత్ర స్థాయిలో డిజిటల్ అక్షరాస్యత చాలా బాగుందని కావున ఖచ్చితంగా ఉత్తమ డేటాను సేకరించడానికి వీలు కలుగుతుందని డా.శర్మ పేర్కొన్నారు. జనాభా గణన డేటా ప్రణాళిక, విధాన అభివృద్ధి మరియు సమాజ అవసరాలను అర్థం చేసుకోవడానికి కీలక మైనదిగా ఆయన చెప్పారు.అంతేగాక ఖచ్చితమైన ప్రణాళిక మరియు వనరుల కేటాయింపు కోసం ప్రక్రియ చాలా ముఖ్యమైనదని చెప్పారు.జనాభా గణన విజయవంతం అనేది అంకిత భావంతో పాల్గొనడంపై ఎక్కువగా ఆధారపడి ఉంటుందన్నారు. అంతేగాక డేటా సేకరణ కోసం నియమించబడే ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లకు సమర్థవంతమైన శిక్షణపై కూడా ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు.జనాభా లెక్కల సేకరణ విజయవంతం అనేది సేకరించే డేటాను బట్టి ఉంటుందని చెప్పారు.జనాభా లెక్కల సేకరణకు సంబంధించి ఇప్పటికే రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నుండి పలు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని డా.శర్మతెలిపారు. 2027 జనాభా లెక్కల సేకరణకు ఒక ప్రత్యేకత ఉందని డిజిటల్ రూపంలో జనాభా లెక్కల సేకరణతో పాటు వెబ్ పోర్టల్ ద్వారా ప్రజలు సహితం వ్యక్తిగతంగా సెల్ఫ్ ఎన్యుమరేట్ చేసుకునేందుకు వీలుందని డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ డా.శర్మ వెల్లడించారు.జనాభా లెక్కల సేకరణ విషయంలో ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులు కీలకపాత్ర పోషించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈసమావేశంలో జనాభా లెక్కల సేకరణ రాష్ట్ర నోడలు అధికారి మరియు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ మాట్లాడుతూ ఈసారి జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను డిజిటల్ విధానంలో చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. అందుకు అనుగుణంగా మొబైల్ అప్లికేషన్,వెబ్ పోర్టల్ ను రూపొందించడం జరిగిందని తెలిపారు.వివిధ శాఖల సమన్వయంతో ఖచ్చితమైన వివరాలతో కూడిన జనాభా లెక్కల సేకరణకు అన్ని విధాలా కృషి చేయడం జరుగుతుందని అన్నారు.జిల్లా ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులుగా జిల్లా కలక్టర్లు, మున్సిపల్ కార్పొరేషన్లలో మున్సిపల్ కమీషనర్లు ప్రత్యేక బాధ్యతగా జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను విజయవంతంగా చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ జె.నివాస్ మాట్లాడుతూ దేశంలో మొదటి సారిగా డిజిటల్ విధానంలో జనాభా లెక్కల సేకరణకు భారత ప్రభుత్వం చర్యలు చేపట్టిందని కావున రాష్ట్రంలో విజయవంతంగా జనాభా లెక్కల సేకరణకు ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇందుకు సంబంధించి అన్ని జిల్లాలకు అవసరమైన మార్గదర్శకాలను జారీ చేయడం జరిగిందని వివరించారు. ఈసమావేశంలో రాష్ట్ర స్థాయి సెన్సస్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు తరపున సిడిఎంఏ జి.సంపత్ కుమార్,కమీషనర్ సర్వే అండ్ సెటిల్మెంట్స్ అండ్ ల్యాండ్ రికార్డ్సు ఆర్.కూర్మనాధ్, స్వర్ణ గ్రామ,వార్డుల డైరెక్టర్ శివ ప్రసాద్, జిల్లా సెన్సస్ అధికారులైన జిల్లా కలక్టర్లు,వివిధ మున్సిపల్ కార్పొరేషన్ల ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులైన మున్సిపల్ కమీషనర్లు,జేసిలు, డిఆర్ఓలు,అదనపు కమీషనర్లు,డిప్యూటీ కమీషనర్లు పాల్గొన్నారు

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు లాభదాయక మార్కెట్ లక్ష్యం

- గుంటూరు, రాజమండ్రి, విశాఖపట్నం,తిరుపతి కుప్పంలలో సమావేశాలు
- 21 వ తేది నుండి మార్చి 3వ తేది వరకు ప్రాంతీయ నెట్ వర్కింగ్ మీట్
- రైతు సాధికార సంస్థ ముందడుగు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి రైతు సాధికార సంస్థ ఆంధ్ర ప్రదేశ్ ప్రజా బాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం ద్వారా అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమంలో బాగంగా రసాయన రహిత ఉత్పత్తులకు లాభదాయక మార్కెటింగ్ కల్పించే ఉద్దేశ్యంతో ఈ నెల 21 వ తేది నుండి మార్చి 3వ తేది వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో నెట్వర్కింగ్ సమావేశాలను ఏర్పాటు చేస్తోందని ఎపీసీఎన్ఎస్ సంస్థ ఒక ప్రకటనలలో వివరించింది. ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగుచేస్తున్న రైతులు, కొనుగోలుదారుల మధ్య ఉన్న అంతరాన్ని తొలగించి, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా 'రైతు సాధికార సంస్థ' గుంటూరు, రాజమండ్రి, విశాఖపట్నం,తిరుపతి కుప్పం నగరాలలో ఈ ప్రాంతీయ నెట్వర్కింగ్ సమావేశాలను నిర్వహిస్తోంది. ఈ సమావేశానికి రైతు సాధికార సంస్థ ఉన్నత అధికారులతో పాటు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ , వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ తదితర అనుబంధ శాఖల ఉన్నతాధికారులు , ఆయా జిల్లాల కలెక్టర్లు కూడా పాల్గొననున్నారు. గ్రామ స్థాయిలో ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలను పండిస్తున్న రైతులు ఒకవైపు కొనుగోలుదారుల కోసం నిరీక్షిస్తుండగా సమీకరణ కర్తలు (అగ్రిగే టర్స్), హోల్‌సేలర్లు, రిటైలర్లు, ప్రాసెసింగ్ యూనిట్లు, పెద్ద సంస్థాగత కొనుగోలుదారులు నాణ్యమైన ఉత్పత్తుల కోసం వెతుకుతున్నారు. వీరి మధ్య సరైన అవగాహన లేకపోవడం ప్రధాన లోపంగా మారింది. దీనివల్ల స్థానికంగా నాణ్యమైన పంట అందుబాటులో ఉన్నప్పటికి కొనుగోలుదారులు ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకుంటున్నారు. ఫలితంగా స్థానిక రైతులు తక్కువ ధరలకే దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి. ఈ పరిస్థితిని మార్చి, ప్రకృతి వ్యవసాయం ద్వారా లభించే ఉత్పత్తులకు స్థానిక గ్రామీణ ఆర్థిక వ్యవస్థలోనే విలువ లభించేలా ఈ నెట్వర్కింగ్ సమావేశాలను రూపొందించింది.

ఈ ప్రాంతీయ సమావేశాల ద్వారా ఉత్పత్తిదారులు, వ్యాపారులు ఒకే వేదికపై నేరుగా చర్చించుకునే అవకాశం కలుగుతుంది. దీనివల్ల పంట నాణ్యత, ప్యాకేజింగ్ ప్రమాణాలు, ధరలు మరియు సరఫరా సమయంపై స్పష్టత ఏర్పడి, పరస్పర నమ్మకం పెరుగుతుంది. కేవలం ఒకసారి పరిచయం కావడమే కాకుండా, దీర్ఘకాలిక వాణిజ్య సంబంధాలు ఏర్పడడం ద్వారా రైతులకు ఆదాయ భరోసా కలుగుతుంది. దీనికి తోడు ప్యాకేజింగ్, బ్రాండింగ్, లాజిస్టిక్స్ మరియు డిజిటల్ కామర్స్ రంగాల్లోని సర్వీస్ ప్రొవైడర్ల భాగస్వామ్యం కూడా ఉండటం వల్ల, రైతులకు ఆధునిక మార్కెట్ మెళకువలు కూడా అందుబాటులోకి వస్తాయి. జిల్లా అధికారుల పర్యవేక్షణలో జరిగే ఈ కార్యక్రమాలు కేవలం సంఖ్యల కోసం కాకుండా, నిజమైన కొనుగోలు సామర్థ్యం ఉన్న భాగస్వాములను అనుసంధానించడమే లక్ష్యంగా ముందుకు సాగుతాయి. ఈ




కార్యక్రమం ముగిసిన తర్వాత కూడా జిల్లా బృందాలు నిరంతరం పర్యవేక్షిస్తాయి. కొత్తగా కుదిరిన వ్యాపార ఒప్పందాల్లో ఎదురయ్యే రవాణా, నిల్వ మరియు సర్టిఫికేషన్ వంటి సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తారు. ఈ సమగ్ర మార్కెటింగ్ వ్యూహం ద్వారా ప్రకృతి వ్యవసాయం ఒక లాభదాయకమైన వ్యవస్థగా మారి, రాష్ట్రవ్యాప్తంగా ప్రకృతి సాగు విస్తరణకు మరియు గ్రామీణ ఆర్థిక పురోగతికి బాటలు వేయనుంది.

# క్రీడలకు పెద్ద పీట వేస్తున్న ఎన్డీఏ కూటమి

- అమరావతిలో స్పోర్ట్స్ సిటీ
- క్రీడలు పోలీసుల్లో ఐక్యతను పెంచుతాయి : హోంమంత్రి అనిత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి క్రీడలకు పెద్దపీట వేస్తోందని హోం మంత్రి అనిత అన్నారు. అమరావతి ప్రజల రాజధాని, దానిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని... అంతర్జాతీయ ప్రమాణాలతో రాజధాని అమరావతిలో నిర్మిస్తున్న స్పోర్ట్స్ సిటీకి ఈ క్రీడలు స్ఫూరిగా నిలిచి.. భవిష్యత్తులో నిర్వహించబోయే జాతీయ, అంతర్జాతీయ పోటీలకు వేదికగా నిలుస్తాయన్నారు. 2వ అఖిల భారత పోలీసు సౌత్ జోన్ టీ-20 క్రికెట్ టోర్నమెంట్ 2025-26 పోటీలు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్... 6వ బెటాలియన్ గ్రౌండ్స్, మంగళగిరిలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన హోంమంత్రి అనిత మాట్లాడుతూ..పోసులు అనునిత్యం ప్రజాభద్రత కోసం 24 గంటలు విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి క్రీడలు పోలీసుల్లో ఐక్యతను పెంపొందించడమే కాకుండా, శారీరక మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని... క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి టోర్నమెంటులు ఎంతో దోహదపడతాయని హటరీం మంత్రి అన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడా స్ఫూర్తితో పాల్గొనడమే నిజమైన విజయమని హెం మంత్రి అనిత పేర్కొన్నారు. మహిళా పోలీసులకు కూడా స్పోర్ట్స్ మీట్ ఏర్పాటు చేయాల్సిందిగా డీజీపీ హరీష్ కుమార్ గుప్తాను హోం మంత్రి అనిత ఈ సందర్భంగా కోరారు.

డీజీపీ హరీష్ కుమార్ గుప్తా...

ఈ సందర్భంగా డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ పోలీసు దళాల ఐక్యత, క్రమశిక్షణ, సేవాస్ఫూర్తికి ప్రతీకగా ఈ టీ-20 క్రికెట్ టోర్నమెంట్ నిలుస్తుందన్నారు. "2వ అఖిల భారత పోలీసు సౌత్ జోన్ టి-20 క్రికెట్ టోర్నమెంట్ 2025-26"కు ఆతిథ్యం ఇవ్వడం ఆంధ్రప్రదేశ్ పోలీసులకు గొప్ప గౌరవమన్నారు. గత సంవత్సరం అక్టోబర్ మాసంలో 2వ ఆల్ ఇండియా వెయిట్ లిఫ్టింగ్ క్లస్టర్ పోటీలను ఏపీ పోలీసులు విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. అఖిల భారత పోలీసు క్రీడల చరిత్రలో తొలిసారిగా ఈ టీ-20 క్రికెట్ టోర్నమెంటును సెమీ ఫైనల్ స్టేజ్ నుండి డీడీ స్పోర్ట్ ఛానల్ ద్వారా 160 దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం చేయనుండటం ఈ టోర్నీకి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోందన్నారు. ఈ టోర్నమెంట్ పోలీసు సిబ్బందిలో స్నేహభావం, క్రమశిక్షణ, ఐక్యత పెంపొదిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. క్రీడల్లో పాల్గొనడమే అసలైన విజయం, క్రీడా స్ఫూర్తని డీజీపీ ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. ఈ టీ-20 క్రికెట్ టోర్నమెంటు నిర్వహణ ద్వారా రాష్ట్రం పోలీసు క్రీడలకు కేంద్రంగా నిలుస్తోందని పేర్కొన్నారు. దేశం నలుమూలల నుంచి వచ్చి ఈ టోర్నమెంటులో పాల్గొంటున్న పోలీసు క్రీడాకారులు ఉత్సాహం, క్రీడా స్ఫూర్తి ప్రశంసనీయమని డీజీపీ కొనియాడారు. ఈ క్రీడల ద్వారా పోలీసు శాఖ ప్రతిష్టను మరింత ఇనుమడింపజేయాల్సిందిగా డీజీపీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ క్రీడాస్ఫూర్తిని విధి నిర్వహణలోనూ ఆచరించి, పోలీసు శాఖ ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాల్సిందిగా డీజీపీ పేర్కొన్నార్.. ఈ టోర్నమెంటులో పాల్గొంటున్న వారందరికీ ఈ పోటీలు చిరస్మరణీయ జ్ఞాపకాలు అందించాలని కోరుకుంటూ క్రీడాకారులకు డీజీపీ హరీష్ కుమార్ గుప్తా శుభాకాంక్షలు తెలియజేశారు ..ఈ కార్యక్రమంలో అడిషనల్ డీజీ (లా అండ్ ఆర్డర్) ఎన్. మదుసూదనరెడ్డి, ఐపీఎస్, ఐజీ వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ కె.వి. మోహనరావు, ఐపీఎస్, డీఐజీ అన్బురాజన్, ఐపీఎస్ (వెల్ఫేర్ అండ్ స్పోర్ట్) పోలీసు శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మంత్రి సత్యకుమార్‌కు శాసన సభాధ్యక్షుని ప్రశంస

- ప్రశ్నోత్తరాల కోసం బాగా హోంవర్క్ చేశారని వ్యాఖ్య
- ఆసుపత్రుల అభివృద్ధి, సేవలపై సభలో సమగ్ర సమాధానమిచ్చిన మంత్రి



ఈ వారంలో ప్రేక్షకుల కోసం మరింత ఉత్తేజకరమైన సమయం ఉంటుంది, ఎందుకంటే ఈవెంట్లో రాంబా ప్రత్యేక జడ్జిగా జట్టులో చేరింది. ఆమె గ్లామర్, అనుభవం మరియు సమర్థమైన అవగాహన షోకు కొత్త ఉత్సాహాన్ని తీసుకురావటంతో పాటు, అద్భుతమైన హాస్యంతో ప్రేక్షకులను అలరిస్తుంది. అంతేకాకుండా, ప్రముఖ నటి లావణ్య త్రిపాఠి మరియు విజయవంతమైన దర్శకుడు అనిల్ రావిపూడి ప్రత్యేక అతిథులుగా షోలో పాల్గొంటారు, వారి ఉల్లాసభరితమైన ఆటలు మరియు కథనాలతో ప్రత్యేక లభ్యాలు అందిస్తారు.

ఈ వారపు ఎపిసోడ్లలో డాన్స్ ప్రదర్శనలకు సంబంధించిన అద్భుతమైన కూర్పులతో పాటలు, భావోద్వేగపూరిత ప్రయాణాలు, కోచింగ్ శిక్షణ, అద్భుతమైన ప్రదర్శనలు మరియు వినోదభరితమైన క్షణాలు ప్రేక్షకులను ఉల్లాసపరుస్తాయి. "ఆట" మళ్లీ తన ఉత్కంఠభరితమైన కథనాలతో, ఆకట్టుకునే ప్రదర్శనలతో ప్రతి వీకెండ్‌లో తన కచేరీని కొనసాగిస్తుంది.

ఈ వారపు ఎపిసోడ్లను మిస్ చేయకండి! శనివారం మరియు ఆదివారం రాత్రి 9 గంటలకు జీ తెలుగు ఛానెల్లో చూడండి!

## టాటా గ్రూప్ మరియు ఓపెన్‌ఏఐ మైత్రి




టాటా గ్రూప్ మరియు ఓపెన్‌ఏఐలు భారతదేశంలో మరియు ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో మార్పును ప్రేరేపించేందుకు ఒక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించాయి. ఈ భాగస్వామ్యం ద్వారా టాటా గ్రూప్ సంస్థలకు ఏఐ ఆధారిత నూతనతలను ప్రోత్సహించడంతో పాటు, భారతదేశంలో 100 మెగావాట్ల సామర్థ్యంతో ఏఐ పౌరసరఫరా నిర్మాణం చేయడం, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ మరియు ఓపెన్‌ఏఐ కలిసి పరిశ్రమకు ప్రత్యేకమైన ఏఐ పరిష్కారాలను అభివృద్ధి చేయడం వంటి కార్యక్రమాలను ప్రారంభిస్తాయి. ఈ భాగస్వామ్యం భారతీయ యువతకు ఏఐ శిక్షణ మరియు వనరులను అందించి, భారతదేశాన్ని గ్లోబల్ ఏఐ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఉంది. ఈ భాగస్వామ్యం మరిన్ని ముఖ్యమైన అంశాలను కూడా కలిగి ఉంది, వీటితో భారతదేశంలో ఏఐ ప్రయోగాలు, నూతన అభివృద్ధి మరియు సామాజిక ప్రభావాలు మరింత పెరిగే అవకాశం ఉంది. ఓపెన్‌ఏఐ తన ప్రముఖ "ఎజెంటిక్ ఏఐ" పరిష్కారాలను టీసీఎస్‌తో కలిసి పరిశ్రమలకు అనుకూలంగా అభివృద్ధి చేయడం ద్వారా, వివిధ రంగాల్లో ఇన్నోవేటివ్ పరిష్కారాలను తీసుకురానుంది.

## కోకా-కోలా ఇండియా తిరిగి తీసుకొచ్చిన రింజిం జీరా




కోకా-కోలా ఇండియా తన ప్రఖ్యాత రింజిం జీరాను కొత్త ప్రచారంతో తిరిగి మార్కెట్లోకి తీసుకొచ్చింది. "జీరెల్లో హీరా, రింజిం జీరా" అనే ఆలోచనతో ఈ ప్రచారం జీరా పానీయానికి మరింత వైవిధ్యాన్ని, ఆనందాన్ని తీసుకువస్తుంది. ఈ క్యాంపెయిన్, ప్రాచీన జ్ఞాపకాలను కొత్త రీతిలో నెరవేర్చిన గీతంతో, ఆర్.డి. బర్మన్ యొక్క "దునియా మే లోగో కో..." పాటను ఆధారంగా తీసుకొని, సుపరిచితమైన "బీరం..తరా తరా తారా.." ను "జీరా.."గా మారుస్తుంది. ఈ చిత్రం, సాధారణ రోజువారీ క్షణాలను చూపిస్తూ, రింజిం జీరా యొక్క ప్రత్యేక రుచిని, దానివల్ల కలిగే ఆనందాన్ని, మాటల్ని, ఆకర్షణలను ప్రదర్శిస్తుంది. 70 సంవత్సరాల వార్ధకంతో, రింజిం జీరా తాజాగా ఈ పాటతో అంగీకరించబడింది, ఇది భారతీయ వంటింటి కలలను ప్రతిబింబిస్తుంది. 250మి.లీ. ప్యాకేజీ 10 రూపాయల ధరతో అందుబాటులో ఉండే ఈ పానీయాన్ని ప్రజలకు మరింత సులభంగా అందిస్తుంది.

## ఏపీ బిసి ర్యాలీ: కుల గణనకు కొత్త ఊపులా



ఆంధ్రప్రదేశ్‌లో బీఎస్ వర్గం (బిసి) ప్రాతినిధ్యం మరియు కుల గణనపై కొత్త చర్చల మధ్య పెద్ద ర్యాలీ నిర్వహించబడుతుంది. భారత చైతన్య యువజన పార్టీ (బిసివైపి) "బిసి సింహ గర్జన" పేరుతో ఫిబ్రవరి 22న విజయవాడ పూలే అంబేడ్కర్ గ్రౌండ్స్‌లో ఈ ర్యాలీని నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. ఈ ర్యాలీలో బిసి సమాజం నుండి ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొనటమే కాకుండా, కుల గణన నిర్వహించడమే కాకుండా బిసి పాండిత్య హక్కుల రక్షణ చట్టం అమలు, బిసి సంస్థలకు అదనపు ఆర్థిక బడ్జెట్, భూమి కేటాయింపు, 44% రిజర్వేషన్లను పెంచడం వంటి ముఖ్యమైన డిమాండ్లు కూడా నిలిపే అవకాశం ఉంది. బిసివైపి అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ పార్టీ భవిష్యత్తు కార్యాచరణను వివరించనున్నారు.

## ముత్తూట్ ఫైనాన్స్: అత్యధిక లాభం మరియు గ్రోత్




ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్ డిసెంబరు 31, 2025 నాటికి కన్సాలిడేటెడ్ లోన్ ఆస్తుల నిర్వహణ (ఓయుఎం) ₹1,64,720 కోట్లు చేరుకుని, 48% సంవత్సరానికి వృద్ధి నమోదు చేసింది. ఈ ఏడాది 9 నెలల్లో కన్సాలిడేటెడ్ లాభం ₹7,209 కోట్లు కాగా, ఇది 84% వృద్ధిని సూచిస్తుంది. స్టాండలోన్ లోన్ ఆస్తుల నిర్వహణ ₹1,47,552 కోట్లు చేరగా, గోల్డ్ లోన్ ఓయుఎం ₹1,39,658 కోట్లు చేరింది. ఈ అనుకూల ఆర్థిక వాతావరణంలో, బంగారం ధరల పెరుగుదల, సులభమైన క్రెడిట్ యాక్సెస్ కారణంగా వినియోగదారులు ఎక్కువగా బంగారం రుణాలను తీసుకుంటున్నారు. ముత్తూట్ ఫైనాన్స్ నమ్మకమైన సేవలు మరియు సాంకేతిక ఆధారిత వృద్ధి ద్వారా ఈ విజయాన్ని సాధించింది.

## రుసాల్: అల్యూమినియం ఉత్పత్తిలో సర్క్యులర్ అభ్యుదయం

రుసాల్ తన 'అలో ఇనరహ' ప్రోగ్రామ్ కింద 75% రీసైకిల్ కంటెంట్‌తో అల్యూమినియం ఉత్పత్తులను తయారు చేసి, 3 టన్నుల సిఓ2 కంటే తక్కువ కార్బన్ ఫుట్‌ప్రింట్‌తో సర్క్యులర్ ఉత్పత్తి మోడల్‌ను ముందుకు తీసుకువెళ్లింది. ఈ విజయం ద్వారా, రీసైకిల్ చేయబడిన అల్యూమినియం మరియు 'అలో ఇనరహ' మిశ్రమంతో తయారైన అల్యూమినియం రోలింగ్ స్లాబ్స్ బేవరేజ్ కెన్స్ తయారీకి అందించబడుతున్నాయి. రుసాల్ భారతదేశంలోని ప్యాకేజింగ్ రంగంలో నూతన అవకాశం సృష్టిస్తున్నది, ఎందుకంటే అల్యూమినియం అనేక సార్లు రీసైకిల్ చేయదగినది, ఇది దేశం యొక్క సర్క్యులర్ ఆర్థికతా లక్ష్యాలను అందించడంలో సహాయపడుతుంది.

## ప్యూర్ ఎనర్జీ: వివాదాస్పద సోషల్ మీడియాలో విజయం




ప్యూర్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్‌కు సంబంధించిన దావా కేసులో హైదరాబాదులోని సంసరెడ్డి జిల్లా కోర్టు ₹50 లక్షల నష్టపరిహారం నిర్ణయించింది. ఈ కోర్టు కేసు, సోషల్ మీడియా ఇనరీట్ఫన్సర్ అయిన ఆదిత్య ప్రభాకర్ పై ప్యూర్ ఎనర్జీకి పరాచికత, ఖ్యాతి నష్టం కలిగించిన దాడికి సంబంధించి ఉంది. కోర్టు ఆదేశించినట్లు, ఆదిత్య ప్రభాకర్ పై సరైన వాదనలు లేకుండా కోర్టు ముందుకు రాలేదు, అయితే ప్యూర్ ఎనర్జీ తనకు సంబంధించిన అన్ని అవాస్తవమైన మరియు దుర్ప్రచారం చేసిన వీడియోలను, వ్యాఖ్యలను తొలగించడానికి ఆదేశించబడింది. ఈ తీర్పు భారతదేశంలో స్టార్టప్ కంపెనీలకు ఒక ఉదాహరణగా నిలుస్తుంది, అవి తమ హక్కులను రక్షించుకునేందుకు గణనీయమైన న్యాయ సహాయం పొందగలుగుతున్నాయని చూపిస్తుంది.

## గోబౌల్ట్ మస్టాంగ్ భాగస్వామ్యంతో ₹3,000 కోటి లక్ష్యము




గోబౌల్ట్, భారతదేశంలోని వేయరబల్స్ మరియు ఆడియో బ్రాండ్, తన మస్టాంగ్ భాగస్వామ్యాన్ని విస్తరించి, పర్యవేక్షణ, లాభదాయకత మరియు బ్రాండ్ బలం పై దృష్టి పెట్టింది. ఈ భాగస్వామ్యంతో, గోబౌల్ట్ మూడు కొత్త మస్టాంగ్ స్మార్ట్‌వాచ్లను, "స్టాలియన్", "రేసర్", మరియు "మస్కుల్", మరియు ఒక "మస్టాంగ్ స్ప్రింట్" టిడబ్ల్యుఎస్ ను విడుదల చేసింది. ఈ ఉత్పత్తులు మస్టాంగ్ యొక్క ఆటోమోటివ్ ప్రదర్శనను ఆధారంగా రూపొందించబడ్డాయి మరియు కంపెనీని ప్రీమియం విభాగంలో మరింత ఉత్సాహంగా స్థాపిస్తుంది. గోబౌల్ట్ మానసికంగా మరియు డిజైన్-ప్రేరణ ఉత్పత్తుల ద్వారా దేశవ్యాప్తంగా కొత్త అవకాశాలను సృష్టిస్తోంది, మరియు 2027-28 నాటికి ₹3,000 కోట్లు ఆదాయం లక్ష్యంగా పెట్టుకుంది.

### ఎస్.ఎం.ఎఫ్.జి. ఇండియా క్రెడిట్

## పశు వికాస్ డే ద్వారా గ్రామీణ సంక్షేమం



ఎస్.ఎం.ఎఫ్.జి. ఇండియా క్రెడిట్, భారతదేశంలోని ప్రముఖ ఎన్బిఎఫ్‌సి, 2026 ఫిబ్రవరి 14న 8వ పశు వికాస్ డేను విజయవంతంగా నిర్వహించింది. "సర్వోత్తమ సేవ: పశు, కుటుంబం మరియు ప్రగతి" అనే అంశం ఆధారంగా ఈ కార్యక్రమం గ్రామీణ ప్రాంతాలలో పశు ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం మరియు సుస్థిర ప్రగతిని పెంచేందుకు పని చేసింది. మొత్తం 1.55 లక్షల మందికి లాభం చేకూరింది, ఇందులో 1.4 లక్షల పశువుల చికిత్స మరియు 14,000 మందికి ఆరోగ్యసేవలు అందించడం కూడా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో 47 చోట్ల పశు వికాస్ డే నిర్వహించి, 8,350 పశువులకు ఆరోగ్య సేవలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం గ్రామీణ భారతదేశంలో నేరుగా స్థిరమైన ప్రగతిని అందించడంలో ఎస్.ఎం.ఎఫ్.జి. ఇండియా క్రెడిట్ యొక్క గొప్ప దృష్టిని ప్రతిబింబిస్తోంది.

# రిటైర్ అవుతారా? రిటర్న్ అవుతారా?



## మళ్లీ రాజ్యసభ ఎన్నికల బరిలోకి శరద్ పవార్?-వరుసగా మూడోసారి పెద్దల సభకు?-ఆయనకే ఛాన్స్ ఇవ్వాలనే యోచనలో ఎంవీఏ కూటమి- వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్‌లోని ఓ వర్గం

ముంబై : మహారాష్ట్ర రాజకీయాల్లో మరో కీలక పరిణామం జరుగబోతోందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. లేదు లేదు, కాదు కాదు అంటూనే రాజ్యసభ ఎన్నికల బరిలోకి దిగేందుకు ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ రెడీ అవుతున్నారనే టాక్ వినిపిస్తోంది. రాష్ట్ర రాజకీయాల్లో విస్తృతమైన పరిచయాలతో పాటు సుదీర్ఘ అనుభవం, జాతీయ స్థాయిలో పేరు కలిగిన 85 ఏళ్ల శరద్ పవార్‌ను రాజ్యసభకు పంపాలని యోచిస్తోంది. మహారాష్ట్రలోని 7 రాజ్యసభ సీట్లకు మార్చి 16న ఎన్నికలు జరగనున్నాయి. రాష్ట్రంలోని ఎమ్మెల్యేల సంఖ్యాబలం పరంగా మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమి ఒకే ఒక్కరిని రాజ్యసభకు పంపగలుగుతుంది. ఆ ఒక్క అవకాశాన్ని శరద్ పవార్‌కు ఇవ్వాలనే విషయంపై చర్చ జరుగుతోంది. అయితే దీన్ని కాంగ్రెస్‌లోని ఓ వర్గం వ్యతిరేకిస్తోంది.

**వరుసగా మూడోసారి రాజ్యసభకు శరద్ పవార్**

రాజ్యసభకు వెళ్లాలనే కోరిక తనకు లేదని శరద్ పవార్ ఇంతకుముందే పలుమార్లు స్పష్టం చేశారు. అయితే, అజిత్ పవార్ మరణంతో రాష్ట్ర రాజకీయ సమీకరణాలు మారిన దృష్ట్యా ఆయన రాజ్యసభకు వెళ్లేందుకు మొగ్గుచూపుతారనే అంచనాలు వెలువడుతున్నాయి. తన పార్టీ ఎన్సీపీ (ఎస్పీ) కోసం కాకుండా, ప్రతిపక్ష ఎంవీఏ కూటమి భవిష్యత్తు కోసం రాజ్యసభ ఎన్నికల బరిలోకి దిగేందుకు శరద్ పవార్ సిద్ధం అవుతున్నారనే ప్రచారం జరుగుతోంది. గత ఆరు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్న శరద్ పవార్, ఇప్పటివరకు కేవలం రెండుసార్లే రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారు. 2014లో భారత రాజకీయాల్లో బీజేపీ ప్రభంజనం మొదలయ్యాక, శరద్ పవార్ రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేయాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడింది. ఈవిధంగా 2014, 2020లలో రాజ్యసభకు ఆయన ఎన్నికయ్యారు. ప్రస్తుతం రాజ్యసభ సభ్యుడిగా ఉన్న శరద్ పవార్ పదవీకాలం 2026 ఏప్రిల్లో ము-గియనుంది. దీంతో వరుసగా మూడోసారి ఆయన్ను రాజ్యసభకు పంపి, జాతీయస్థాయిలో ప్రతిపక్ష ఇండియా కూటమి వాణిని బలోపేతం చేయాలని విపక్షాలు భావిస్తున్నాయి.

**'మహా' రాజ్యసభ ఎన్నికల్లో ఎవరి బలం ఎంత?**

రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్‌ను ఫిబ్రవరి 18న తేదీన కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. మహారాష్ట్రలో మొత్తం 288 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. రాజ్యసభ ఎన్నికల్లో ఒక సీటును గెలవాలంటే కనీసం 37 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. ప్రస్తుతం ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమిలో శరద్ పవార్ ఎన్సీపీ, కాంగ్రెస్, ఉద్ధవ్ శివసేన ఉన్నాయి. ఈ కూటమికి 50 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. అత్యధికంగా ఉద్ధవ్ శివసేనకు 20 మంది, కాంగ్రెస్‌కు 16 మంది, శరద్ ఎన్సీపీకి 10 మంది, సమాజ్ వాదీ పార్టీకి ఇద్దరు, పీజాంట్స్ అండ్ వర్కర్స్, సీపీఐ పార్టీలకు చెరో ఎమ్మెల్యే ఉన్నారు. 7 రాజ్యసభ సీట్లకు ఎన్నికలు జరగనున్నాయి. వీటిలో ఒకే ఒక సీటును గెలిచే బలం మహా వికాస్ అఘాడీ కూటమికి ఉంది.

ఇటీవలి కాలంలో శరద్ పవార్ ఎన్సీపీ, బీజేపీ మధ్య పెరుగుతున్న సాన్నిహిత్యంపై రాజకీయ వర్గాల్లో హాట్ డిబేట్ నడుస్తోంది. శరద్ పవార్ ఎన్సీపీ భవిష్యత్తులో బీజేపీలో విలీనం అవుతుందనే ఆందోళన కాంగ్రెస్‌లోని ఒక వర్గం నేతల్లో వ్యక్తమవుతోంది. ఈ రాజ్యసభ ఎన్నికల్లో విపక్ష ఎంవీఏ కూటమికి లభించే ఒకేఒక్క రాజ్యసభ సీటును శరద్ పవార్‌కే కేటాయిస్తే, భవిష్యత్తులో కూటమి ఇబ్బంది పడాల్సి వస్తుందనే అభిప్రాయాన్ని కొందరు కాంగ్రెస్ నేతలు వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ బీజేపీతో శరద్ పవార్ ఎన్సీపీ చేతులు కలిపితే, ఈ ఒక్కగానొక్క రాజ్యసభ సీటు కూడా అధికార మహాయుతి కూటమి ఖాతాలోకి వెళ్లిపోతుందని వారు వాదిస్తున్నారు. ఎంవీఏ కూటమి తరఫున ఇప్పటికే వరుసగా రెండుసార్లు శరద్ పవార్‌ను రాజ్యసభకు పంపించాము, ఈసారి మరొక విపక్ష పార్టీకి రాజ్యసభ సీటును ఇవ్వాలని కోరుతున్నారు. 85 ఏళ్ల వయసులో ఉన్న శరద్ పవార్‌కు ఈసారి రాజ్యసభ ఛాన్స్ లభించకుంటే, ఆయన రాజకీయాల నుంచి రిటైర్ అయినట్లుగా భావించాల్సి ఉంటుంది.

**ఎంవీఏ కూటమితోనే కలిసి పోటీ చేస్తాం : సుప్రియా సూలే**

"మేం ఈ రాజ్యసభ ఎన్నికల్లో మహావికాస్ అఘాడీ కూటమితోనే కలిసి పోటీ చేస్తాం. రాబోయే ఎనిమిది, పది రోజుల్లో మహావికాస్ అఘాడీ కూటమి నాయకుల సమావేశం జరుగుతుంది. దీనిలో రాజ్యసభ అభ్యర్థిత్వంపై చర్చిస్తాం. అందరం కలిసి ఈ నిర్ణయాన్ని తీసుకుంటాం" అని ఈటీవీ భారత్‌తో శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలే చెప్పారు.

**రాజ్యసభలో తాత, మనవడు?**

ఎమ్మెల్యేల సంఖ్యాబలం పరంగా అజిత్ పవార్ ఎన్సీపీ ప్రస్తుతం స్ట్రాంగ్ పొజిషన్‌లో ఉంది. ఆ పార్టీకి 40 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. అంటే అజిత్ పవార్ ఎన్సీపీ ఒంటరిగానే రాజ్యసభకు అభ్యర్థిని ఎన్నుకోగలదు. ఈసారి అజిత్ ఎన్సీపీ తరఫున రాజ్యసభ సీటును అజిత్ పవార్ పెద్ద కొడుకు పార్థ్ పవార్‌కు ఇస్తారనే ప్రచారం జరుగుతోంది. పార్థ్ పవార్ పేరును అజిత్ ఎన్సీపీ అధినేత్రి సునేత్రా పవార్ ఖరారు చేశారని పార్టీ వర్గాలు అంటున్నాయి. ప్రారంభంలో, అజిత్ పవార్ చిన్న కొడుకు జై పవార్ పేరును రాజ్యసభ స్థానానికి పరిశీలించారని సమాచారం. అయితే తనకే ఆ అవకాశాన్ని ఇవ్వాలని పార్థ్ పవార్ పట్టుబట్టినట్లు తెలుస్తోంది. అటు పార్థ్ పవార్, ఇటు శరద్ పవార్ ఎన్నిక ఖరారైతే త్వరలోనే రాజ్యసభలో తాత, మనవడును చూస్తాం.

**కోర్ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకుంటాం: ఎన్సీపీ**

"పార్థ్ పవార్‌కు రాజ్యసభ సీటును ఖరారు చేసే అంశంపై ఎన్సీపీ కోర్ కమిటీ సమావేశంలో చర్చించి ఒక నిర్ణయాన్ని తీసుకుంటాం. ఎన్సీపీ కోర్ కమిటీతో పాటు మిత్రపక్షాలు బీజేపీ, శిందే శివసేన కూడా పార్థ్ పవార్ పేరుకు అంగీకారం తెలిపాయి. మూడు పార్టీల మద్దతుతో పార్థ్ పవార్‌ను రాజ్యసభకు నామినేట్ చేసే అవకాశం ఉంది" అని ఎన్సీపీ రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ తత్కరే 'ఈటీవీ భారత్'కు చెప్పారు.

**ప్రతిపక్షాలకు బలమైన గొంతుక ఆయనే**

మహారాష్ట్రలో ప్రతిపక్షాలకు బలమైన గొంతుకగా శరద్ పవార్ నిలుస్తున్నారు. 85 ఏళ్ల వయసులోనూ ఆయన రాష్ట్ర రాజకీయాల్లో చురుగ్గా వ్యవహరిస్తున్నారు. గత 60 ఏళ్లలో ఆయన మొత్తం 14 ఎన్నికల్లో పోటీ చేసి ఎప్పుడూ ఓడిపోలేదు. అందుకే పార్టీలోని, రాజకీయ వర్గాల్లోని చాలామంది శరద్ పవార్ మళ్లీ రాజ్యసభకు వెళ్లాలని కోరుకుంటున్నారు. ప్రస్తుత సమీకరణాల ప్రకారం, శరద్ పవార్ బీజేపీతో చేతులు కలిపే అవకాశాలే లేవని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

**ఎన్సీపీల విలీనం జరుగుతుందా?**

శరద్ పవార్ ఎన్సీపీ, అజిత్ పవార్ ఎన్సీపీ ఏకం అవుతాయా? అది సాధ్యమయ్యే విషయమేనా? అనే దానిపై మహారాష్ట్ర ప్రజల్లో ఇప్పటికీ చర్చ జరుగుతోంది. జనవరి 28న విమాన ప్రమాదంలో అజిత్ పవార్ చనిపోయిన తర్వాత ఈ చర్చలు మరింత ఊపందుకున్నాయి. అజిత్ మరణించిన వెంటనే, ఆయన భార్య సునేత్రా పవార్ ఉప ముఖ్యమంత్రి అయ్యారు. గతంలో అజిత్ పవార్, శరద్ పవార్ ఎన్సీపీ రాష్ట్ర అధ్యక్షుడు జయంత్ పాటిల్ మధ్య ఇరు పార్టీల విలీనంపై చర్చలు జరిగాయనే అంశం తెరపైకి వచ్చింది. సునేత్రా పవార్ డిప్యూటీ సీఎం కావడంతో ప్రస్తుతానికి ఈ అంశం అటకెక్కింది. శరద్ పవార్ మళ్లీ రాజ్యసభకు వెళ్తే, రాష్ట్రంలో రెండు ఎన్సీపీల విలీన ప్రయత్నాలు ఆగిపోతాయనే అభిప్రాయం కూడా కొందరిలో వ్యక్తమవుతోంది. శరద్ పవార్ తన ఎన్సీపీ రాష్ట్ర పగ్గాలను ఎవరికి అప్పగిస్తారనే దానిపైనా సస్పెన్స్ నెలకొంది. ఈ నిర్ణయాలన్నీ మహారాష్ట్రలోని రాజకీయ సమీకరణాలపై దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది.

# ఏఐ సమ్మిట్లో కాంగ్రెస్ వినూత్న నిరసన

## 'చొక్కాలు విప్పి' యూత్ కాంగ్రెస్ నేతల పెరేడ్-ప్రధాని మోదీపై ధ్వజమెత్తిన రాహుల్, ఖర్గే

## యూత్ కాంగ్రెస్ 'అర్ధనగ్న' ప్రదర్శన-పై బీజేపీ తీవ్ర ఆగ్రహం




న్యూఢిల్లీ : ఢిల్లీలో జరుగుతున్న ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ వద్ద కాంగ్రెస్ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. భారత్-అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ యువజన కాంగ్రెస్ కార్యకర్తలు చొక్కాలు విప్పి నిరసన చేపట్టారు. హాల్ నంబర్ 5లోకి ప్రవేశించిన సుమారు 10 మంది నిరసనకారులు ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చిత్రాలతో కూడిన టీ-షర్టులతో ఆందోళన చేశారు. ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ను విమర్శిస్తూ, ప్రధాని మోదీ ట్రంప్తో రాజీపడ్డారని ఆరోపించారు. యూత్ కాంగ్రెస్ నిరసనలు చేపట్టిన నేపథ్యంలో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది, పోలీసులు నిరసనకారులను అదుపులోకి తీసుకుని తిలక్ మార్గ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటన తర్వాత భారత్ మండపం లోపల భద్రతను మరింత కట్టుదిట్టం చేసినట్లు పోలీసు అధికారులు తెలిపారు.

**వాళ్లు రాహుల్ గాంధీ సైనికులు**

మరోవైపు ఏఐ సమ్మిట్ దగ్గర చేపట్టిన నిరసనను యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ సమర్థించారు. ఈ నిరసన దేశవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతలోని ఆగ్రహానికి ప్రతిబింబమని ఆయన పేర్కొన్నారు. 'ఈ రోజు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ఏఐ సమ్మిట్ వద్దకు వెళ్లి ప్రధాని మోదీ రాజీపడ్డారని నినాదాలు చేశారు. ఈ ఆగ్రహం కేవలం మా కార్యకర్తలది మాత్రమే కాదు. నేడు నిరుద్యోగులుగా ఉన్న యువతది. మన ప్రధాని రాజీపడ్డారని వారిలో ప్రతి ఒక్కరికీ తెలుసు. అమెరికాతో చేసుకున్న ట్రేడ్ డీల్ వల్ల మన రైతులు, పౌరులు నష్టపోతారు. ఈ ఒప్పందం వల్ల కేవలం అమెరికాకు మాత్రమే ప్రయోజనం. కనుక ప్రజల తరఫున గళమెత్తడం మా బాధ్యత. మన దేశంలో ప్రజాస్వామ్యం ఉంది. కనుక మేము ఎక్కడైనా శాంతియుతంగా నిరసన చేపట్టవచ్చు' అని అన్నారు. నిరసనకారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఢిల్లీ పోలీసులు చేసిన ప్రకటనపై స్పందిస్తూ, తమ పార్టీ కార్యకర్తలు దేనికీ వెనకడుగు వేయరని చిబ్ చెప్పారు. "బీజేపీ ఏ స్థాయికైనా వెళ్లవచ్చు. కానీ మేము రాజ్యాంగ సైనికులం, రాహుల్ గాంధీ సైనికులం. మేము వెనక్కు తగ్గే ప్రసక్తే లేదు. దేశ యువత కోసం నిరంతరం గళమెత్తుతూనే ఉంటాం."

ఐవైసీ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్, అన్నారు.

**క్యారెక్టర్ లేదు, బుద్ధిలేదు!!**

యూత్ కాంగ్రెస్ చేపట్టిన అర్ధనగ్న నిరసనపై బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా నిప్పులు చెరిగారు. యూత్ కాంగ్రెస్ చర్యను 'క్యారెక్టర్ లేని, బుద్ధిలేని చర్య'గా అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ దేశ పురోగతిని అణగదొక్కుతోందని, ఇది మన దేశ విజయాలకు వ్యతిరేకంగా జరుగుతున్న నిరసన అని పేర్కొన్నారు.

"కాంగ్రెస్ మరోసారి తన నైజాన్ని నిరూపించుకుంది. వారి దృష్టిలో ఏఐ అంటే 'ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్', 'యాంబిషియస్ ఇండియా', 'ఆస్పిరేషన్ ఇండియా' కాదు. వారి దృష్టిలో ఏఐ అంటే యాంటీ ఇండియా. అది ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కాదు. అది యాంటీ నేషనల్ కాంగ్రెస్. మన ఏఐ సమ్మిట్ను ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్, ఐరాస సెక్రటరీ జనరల్, శామ్ ఆల్ట్మాన్, సుందర్ పిచాయ్ లాంటి వారందరూ కొనియాడుతున్నారు. చివరకు కాంగ్రెస్ నేత శశిథరూర్ కూడా ఈ సమ్మిట్ అద్భుతమని అన్నారు. కానీ రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ నిరసన చేస్తోంది. ఇది క్యారెక్టర్ లేని, బుద్ధిలేని చర్య. ఇది బీజేపీకో, ప్రధాని మోదీకో వ్యతిరేకంగా చేస్తున్న నిరసన కాదు. ఇది భారతదేశ విజయాలకు వ్యతిరేకంగా చేస్తున్న నిరసన."అని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి - షెహజాద్ పూనావాలా ఆగ్రహం వ్యక్తం చేసాడు

**అర్బన్ నక్సలైట్స్!**

యూత్ కాంగ్రెస్ కార్యకర్తల చర్యలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. "ఈ చర్య కాంగ్రెస్ పార్టీకి సిగ్గుచేటు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఏఐ సమ్మిట్పై వారు విరుచుకుపడ్డారు. ఇది భారత్ వ్యతిరేక కాంగ్రెస్. వారు దేశానికి క్షమాపణ చెప్పాలి. వారు అర్బన్ నక్సలైట్స్ మాదిరిగా ప్రవర్తిస్తున్నారు" అని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి విమర్శించారు.

**రాహుల్ ఫైర్**

అంతకు ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఏఐ సమ్మిట్పై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. "భారతదేశ ప్రతిభను, డేటాను ఉపయోగించుకోవడానికి బదులుగా, ఈ సదస్సును ఒక పీఆర్ స్టంట్గా మార్చారు. ఇక్కడ భారతీయ డేటా విక్రయానికి పెట్టి, చైనా ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారు" అని విమర్శించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ఈ ఏఐ సమ్మిట్ అస్తవ్యస్తంగా ఉందని ఆరోపించారు. 'ప్రపంచానికి భారత్ డిజిటల్, ఏఐ సామర్థ్యాలను చాటిచెప్పాల్సిన కార్యక్రమాన్ని, మోదీ సర్కార్ తన ప్రచార పిచ్చితో గందరగోళంగా మార్చిందని' విమర్శించారు. ప్రదర్శకులు, సందర్శకులు కనీసం నీరు, ఆహారం లాంటి ప్రాథమిక సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా యూత్ కాంగ్రెస్ ఏఐ సమ్మిట్ వద్ద నిరసన చేపట్టడం గమనార్హం.

# ప్రతి ఒక్కరికి, ప్రతిచోటుకు ఏఐ ఫలాలు

## భారత్, అమెరికా టెక్ భాగస్వామ్యం కీలకం-సముద్ర గర్భ కేబుల్స్‌కు గేట్‌వేగా విశాఖపట్టణం- రూ.1.36 లక్షల కోట్లతో వైజాగ్‌లో ఫుల్ స్టాక్ ఏఐహబ్-గూగుల్ ఫీచర్ల వినియోగం భారత్‌లోనే ఎక్కువ-ఏఐ సమ్మిట్లో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ కీలక ప్రకటనలు




న్యూఢిల్లీ : 'ఇది వేగవంతమైన పురోగతి, కొత్త ఆవిష్కరణల యుగం'అని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ అన్నారు. అయితే వీటితో అత్యుత్తమ ఫలితాలే వస్తాయని కచ్చితంగా చెప్పలేమని ఆయన అభిప్రాయపడ్డారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) లాంటి కొత్త ఆవిష్కరణలతో అత్యుత్తమ ఫలితాలను సాధించేందుకు అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఏఐ ఫలాలు ప్రతి ఒక్కరికి, ప్రతిచోటుకు చేరేలా చేయాల్సిన బాధ్యత మనపై ఉందని సుందర్ పిచాయ్ పేర్కొన్నారు.

అమెరికా సారథ్యంలోని టెక్ కూటమి 'పాక్స్ సిలికా'లో భారత్ చేరికపై ఢిల్లీలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్, అమెరికాల మధ్య టెక్ భాగస్వామ్యం అత్యంత కీలకమైందన్నారు. 'పాక్స్ సిలికా' కూటమిలోకి భారత్ చేరనున్న నేపథ్యంలో ఆ కూటమిలోని అన్ని దేశాలకు పిచాయ్ అభినందనలు తెలిపారు. అమెరికా సారథ్యంలోని 'పాక్స్ సిలికా' కూటమిలో చేరిక వల్ల ఏఐ టెక్నాలజీ, సెమీ కండక్టర్లు, అరుదైన ఖనిజ నిక్షేపాలతో ముడిపడిన అంతర్జాతీయ సప్లై చైన్లకు భద్రత, రక్షణ లభిస్తాయన్నారు.

భారత ప్రభుత్వంతో కలిసి ఏఐ యాప్స్ తెస్తాం

'ఏఐ విభాగంలో భారత్ అసాధారణమైన భవిష్యత్తును చూడబోతోంది. ఇందుకోసం మేం కూడా పూర్తి సహకారాన్ని అందిస్తాం. కొత్త ప్రోడక్ట్స్, సామర్థ్యం పెంపు, మౌలిక వసతుల పెంపు ద్వారా చేయూతను అందిస్తాం. భారతీయ కస్టమర్లు, వ్యాపారాలు, డెవలపర్ల కోసం ఏఐ ప్రోడక్ట్స్, సాఫ్ట్‌వేర్లను తయారు చేసే దిశగా ప్రస్తుతం కసరత్తు చేస్తున్నాం. ఏఐ కోచ్ సాఫ్ట్‌వేర్ కోసం 22 గెమ్మా ఓపెన్ సోర్స్ లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్స్‌ను ఇప్పటికే విడుదల చేశాం' 'కొత్త ఏఐ ప్రోడక్ట్స్ అభివృద్ధి విషయంలో మేం భారత ప్రభుత్వంతోనూ కలిసి పనిచేస్తున్నాం. రైతులకు సకాలంలో వాతావరణ సూచనలను అందించే, రోగుల్లో డయాబెటిక్ రెటినోపతిని గుర్తించే ఏఐ యాప్‌లను ప్రభుత్వంతో కలిసి తీసుకురాబోతున్నాం. వీటినన్నీ ఎక్కువ భారతీయ భాషల్లో ఈ యాప్‌లు అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం' అని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ తెలిపారు.

ఆ ఫీచర్లను భారత్‌లోనే ఎక్కువ వినియోగిస్తున్నారు

'సర్కిల్ టు సెర్చ్, లెన్స్ లాంటి గూగుల్ స్కామ్ డిటెక్షన్ ఫీచర్లను ప్రపంచంలో ఎక్కువగా భారత్‌లోనే వినియోగిస్తున్నారు. జెమిని యాప్ వినియోగం యావత్ ప్రపంచంలో శరవేగంగా పెరుగుతోంది. ఆ యాప్ 10 భారతీయ భాషల్లో అందుబాటులో ఉంది. ఎంతోమంది భారతీయ కంటెంట్ క్రియేటర్లు యూట్యూబ్ ద్వారా ప్రపంచానికి భారతీయ సంగీతం, కళలు, సంస్కృతిని చూపిస్తున్నారు'

'భారతీయులకు ఏఐ స్కిల్స్‌ను నేర్పడంపైనా మేం ఫోకస్ పెట్టాం. ఇందుకోసం గూగుల్ ఏఐ స్కిల్స్ ప్రోగ్రాం నడుస్తోంది. కోటిమంది భారతీయులకు ఏఐ టూల్స్‌పై అవగాహన కల్పించాలని మేం టార్గెట్‌గా పెట్టుకున్నాం. విద్యార్థులు, కొత్తగా టెక్ ప్రొఫెషన్స్‌లోకి ఎంటరయ్యే వారికి గూగుల్ ఏఐ సర్టిఫికెట్లను జారీ చేసేందుకు మేం వాధ్వానీ ఏఐ కంపెనీతో కలిసి పనిచేస్తున్నాం. ఈ వారం ఆరంభంలోనే దీనిపై నిర్ణయం జరిగింది' అని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ చెప్పారు.

సముద్ర గర్భ ఫైబర్ ఆప్టిక్ కేబుల్స్‌కు గేట్‌వేగా విశాఖపట్టణం

'భారత్‌లోనే తొలి ఫుల్ స్టాక్ ఏఐ హబ్‌ను ఆంధ్రప్రదేశ్‌లోని వైజాగ్‌లో ఏర్పాటు చేయబోతున్నాం. ఇందుకోసం రూ.1.36 లక్షల కోట్ల పెట్టుబడి పెడతాం. ఆ ఏఐ హబ్ సామర్థ్యం గిగావాట్ల స్థాయిలో ఉంటుంది. దానివల్ల దేశవ్యాప్తంగా ప్రజలకు ఉద్యోగాలు, ఏఐ టెక్నాలజీ ఫలాలు, కొత్త వ్యాపార అవకాశాలు లభిస్తాయి. భారత్, అమెరికాల మధ్య డిజిటల్ ట్రేడ్ రూట్ల ఏర్పాటులోనూ గూగుల్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇరుదేశాల నడుమ వారధిగా పనిచేస్తుంది. అందుకోసం విశ్వసనీయమైన డిజిటల్ ప్రోడక్ట్స్, సముద్రగర్భ కేబుల్స్, ఏఐ హబ్‌లు అవసరం'

'ఇండియా- అమెరికా కనెక్ట్ కార్యక్రమాన్నీ మేం ఇప్పటికే ప్రకటించాం. దీనిలో తొలి ప్రధాన అంతర్జాతీయ సముద్ర గర్భ గేట్‌వేగా విశాఖపట్నం నిలుస్తుంది. వైజాగ్ నుంచి సింగపూర్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా దేశాల వరకు సముద్ర గర్భ ఫైబర్ ఆప్టిక్ కేబుల్స్ కనెక్ట్ అవుతాయి.

ముంబయి టు పశ్చిమ ఆస్ట్రేలియా వరకూ సముద్ర గర్భ కేబుల్స్ ఏర్పాటు అవుతాయి. కొత్తగా అమెరికా ఏర్పాటు చేసిన పాక్స్ సిలికా కూటమి ఈవిధమైన సప్లై చైన్ల భద్రతకు హామీ ఇస్తోంది' అని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ వివరించారు.

# 8 కాదు 11 విమానాలు కూలాయ్

## భారత్- పాకిస్థాన్ యుద్ధంపై లెక్క మార్చిన ట్రంప్

## భారత్- పాకిస్థాన్ యుద్ధాన్ని తానే ఆపినట్లు మరోసారి ప్రకటన

వాషింగ్టన్ : భారత్- పాకిస్థాన్ దేశాల మధ్య గతేడాది తలెత్తిన ఉద్రిక్తతలపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన జోక్యం వల్లే ఇరు దేశాల మధ్య యుద్ధం ఆగిపోయిందని, తద్వారా కోట్లాది మంది ప్రాణాలను కాపాడానని ఆయన పునరుద్ఘాటించారు. భారత్- పాకిస్థాన్ యుద్ధం ఆపకపోతే ఇరు దేశాలపై 200 శాతం టారిఫ్లు విధిస్తానని హెచ్చరించానని ట్రంప్ తాజాగా పేర్కొన్నారు. అలాగే యుద్ధం సమయంలో జరిగిన నష్టంపై తన పాత లెక్కలను సవరించారు. గతంలో ఎనిమిది విమానాలు కూలాయని చెప్పిన ఆయన, తాజాగా ఆ సంఖ్యను 11కి పెంచారు.

వాషింగ్టన్‌లో జరిగిన 'బోర్డ్ ఆఫ్ పీస్' సమావేశంలో ట్రంప్ ప్రసంగిస్తూ 'ఆపరేషన్ సిందూర్ సమయంలో యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. ఇరు దేశాలు పరస్పరం దాడులు చేసుకున్నాయి. ఆ ఘర్షణలో ఏకంగా 11 అత్యంత ఖరీదైన యుద్ధ విమానాలు కూల్చేశారు. పరిస్థితి చేయి దాటిపోయే సమయంలో నేను జోక్యం చేసుకున్నారు' అని ట్రంప్ పేర్కొన్నారు. విశేషమేమిటంటే, ఈ వివాదం మొదలైన కొత్తలో కేవలం 5 విమానాలు కూలాయని చెప్పిన ట్రంప్, ఆ తర్వాత ఆ సంఖ్యను 8కి, ఇప్పుడు ఏకంగా 11కి పెంచుతూ రావడం గమనార్హం.


'భారత్‌కు మాకు మధ్య జరగాల్సిన యుద్ధాన్ని ఆపి, ప్రెసిడెంట్ ట్రంప్ సుమారు 2.5 కోట్ల మంది ప్రాణాలను కాపాడారని పాకిస్థాన్ ప్రధాని మా చీఫ్ ఆఫ్ స్టాఫ్ ముందే చెప్పారు. అప్పుడు యుద్ధం చాలా తీవ్రంగా సాగుతోంది. యుద్ధ విమానాలు కూల్చివేసుకుంటున్నారు. ఆ సమయంలో నేను వారిద్దరికీ మోదీ, షెహబాజ్ షరీఫ్ ఫోన్ చేశాను. నాకు వారిద్దరూ తెలుసు. ప్రధాని మోదీ అయితే నాకు చాలా బాగా తెలుసు. 'మీరు ఈ గొడవను ఇక్కడితో పరిష్కరించుకోకపోతే, నేను మీ ఇద్దరితోనూ ఎటువంటి వాణిజ్య ఒప్పందాలు చేసుకోను' అని వారికి తెగేసి చెప్పాను. ఒకవేళ మీరు యుద్ధం చేస్తే, రెండు దేశాల నుంచి వచ్చే వస్తువులపై 200 శాతం సుంకాలు విధిస్తాను' అని చెప్పినట్లు ట్రంప్ పేర్కొన్నారు.

2025 ఏప్రిల్‌లో జరిగిన పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది భారత పౌరులు వీరమరణం పొందారు. దాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సింధూర్' చేపట్టింది. ఈ ఆపరేషన్‌లో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం మెరుపు దాడులు నిర్వహించింది. అప్పుడే భారత్- పాక్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకోవడంతో తాను జోక్యం చేసుకున్నట్లు ట్రంప్ చెప్పారు.

'బోర్డ్ ఆఫ్ పీస్'లో చైనా, రష్యాలు ఉంటే బాగుంటుంది: ట్రంప్

'బోర్డ్ ఆఫ్ పీస్' సమావేశంలో ట్రంప్ చైనా, రష్యా విషయాన్ని ప్రస్తావించారు. ఈ బోర్డులో చైనా, రష్యా దేశాలు కూడా సభ్యులుగా ఉండాలని తాను కోరుకుంటున్నట్లు ఆకాంక్షించారు. 'చాలా దేశాలు ఈ బోర్డులో చేరడానికి ఆసక్తి చూపిస్తున్నాయి. చైనా, రష్యా కూడా ఇందులో ఉంటే నేను చాలా సంతోషిస్తాను. మేము ఇప్పటికే వారిని ఆహ్వానించాం' అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో తనకున్న సత్సంబంధాలను ట్రంప్ గుర్తు చేసుకున్నారు.

ప్రెసిడెంట్ షీతో తనకు చాలా మంచి సంబంధం ఉందని, నేను ఏప్రిల్‌లో చైనా వెళ్తున్నానని చెప్పారు. గతసారి నేను చైనా వెళ్లినప్పుడు జిన్‌పింగ్ నన్ను చాలా గౌరవంగా చూసుకున్నారని పేర్కొన్నారు. అంతర్జాతీయ వివాదాలను




పరిష్కరించే లక్ష్యంతో ఈ బోర్డుకు అమెరికా తరఫున 10 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 83,000 కోట్లు) విరాళం ప్రకటించారు. ఈ బోర్డు తొలుత గాజా స్ట్రిప్ పునర్నిర్మాణ పనులపై దృష్టి సారించనుంది. భద్రతా మండలి శాశ్వత సభ్య దేశాలుగా ఉన్న ఫ్రాన్స్, బ్రిటన్, రష్యా, చైనా ఈ బోర్డులో ఇందులో చేరలేదు. యూరోపియన్ యూనియన్ కూడా ఈ బోర్డులో చేరకూడదని నిర్ణయించుకుంది.




# 'సర్' విధుల్లో జ్యుడిషియల్ అధికారులు..

## సుప్రీం కోర్టు అసాధారణ నిర్ణయం
## మమత సర్కార్, ఈసీల మధ్య నిందలపర్వం
## ఇది దురదృష్టకర పరిణామమని ధర్మసనం ఆవేదన



న్యూఢిల్లీ : పశ్చిమ బెంగాల్‌లో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం మధ్య నిందల పర్వం కొనసాగుతోందని సుప్రీం కోర్టు పేర్కొంది. ఇది దురదృష్టకర పరిణామమని అభిప్రాయపడింది. ఈ సందర్భంగా అసాధారణ నిర్ణయం తీసుకున్న సర్వోన్నత న్యాయస్థానం ఈ ప్రక్రియలో సాయం చేసేందుకు జ్యుడిషియల్ అధికారులను నియమించాలని హైకోర్టుకు ఆదేశించింది. ఎస్ఐఆర్ దరఖాస్తులపై వచ్చే అభ్యంతరాలను ఈ అధికారులు పరిశీలిస్తారని స్పష్టం చేసింది.

రాష్ట్రంలో కొనసాగుతున్న 'సర్' ప్రక్రియ పరిశీలనకు గ్రేడ్ ఏ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం నియమించకపోవడంపై సుప్రీం కోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం తీరును ప్రస్తావిస్తూ.. "రెండు రాజ్యాంగబద్ధ విభాగాల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణల పర్వం కొనసాగుతుండటం దురదృష్టకర పరిణామం. ఇది వ్యవస్థల మధ్య అపనమ్మకాన్ని రుజువు చేస్తోంది. అభ్యంతరాల స్వీకరణ దశలో ఈ ప్రక్రియ ఆగిపోయింది" అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. ఈ నేపథ్యంలోనే 'సర్' ప్రక్రియ కోసం జ్యుడిషియల్ అధికారులతోపాటు మాజీ న్యాయమూర్తుల సాయం తీసుకోవాలని, సంబంధిత అధికారులను నియమించుకోవాలంటూ కలకత్తా హైకోర్టుకు ఆదేశాలు జారీ చేసింది.

# ఏఐ సమ్మిట్‌లో ఏపీఈపీడీసీఎల్ జిఐఎస్ మ్యాపింగ్




విశాఖపట్నం, ఫిబ్రవరి 20: న్యూఢిల్లీలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి ఏఐ సమ్మిట్‌లో ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) సీఎండి ఇమ్మడి పృథ్వీ తేజ్ పాల్గొని, సంస్థలో అమలులో ఉన్న అత్యాధునిక జిఐఎస్ మ్యాపింగ్ వ్యవస్థపై రూపొందించిన ప్రత్యేక వీడియోను ప్రదర్శించారు.

ఈ సమ్మిట్‌లో ప్రపంచ స్థాయి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నిపుణులు, ఇంధన రంగ నిపుణులు, విధాన నిర్ణేతలు, సాంకేతిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీఈపీడీసీఎల్ లో అమలవుతున్న డిజిటల్ మార్పులు, ముఖ్యంగా ఎండ్-టు-ఎండ్ జిఐఎస్ ఆధారిత ఆస్తి మ్యాపింగ్, డిజిటల్ ట్విన్ కాన్సెప్ట్, మరియు ఏ ఐ ఆధారిత గ్రిడ్ విశ్వసనీయత వ్యవస్థపై వివరణాత్మకంగా ప్రదర్శించారు.

ఏపీఈపీడీసీఎల్ ఇప్పటికే తన పరిధిలోని విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఫీడర్లు, సబ్‌స్టేషన్లు వంటి అన్ని నెట్‌వర్క్ ఆస్తులను పూర్తిగా జిఐఎస్ లో మ్యాప్ చేసి, వాటిని ఒక సమగ్ర డిజిటల్ ఎకోసిస్టమ్‌గా అభివృద్ధి చేసింది. ఈ జిఐఎస్ వ్యవస్థను ఎస్ఏపి ఈ ఆర్ పి , అవుటేజ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఓఎంఎస్), మొబైల్ ఫీల్డ్ యాప్స్‌తో అనుసంధానం చేయడం ద్వారా రియల్‌టైమ్ మానిటరింగ్, వినియోగదారులకు వేగవంతమైన సేవల అందజేత సాధ్యమవుతోంది.

అదేవిధంగా, ఏ ఐ ఆధారిత ఎలక్ట్రిక్ గ్రిడ్ రిలయబిలిటీ సిస్టమ్ ద్వారా స్మార్ట్‌ఫోన్ ఆధారిత తనిఖీలతో వాలిన స్థంభాలు, క్రాస్‌ఆర్మ్ టిల్ట్, విరిగిన,తుప్పు, భద్రతా లోపాలను గుర్తించే విధానాన్ని వీడియోలో ప్రదర్శించారు. ఈ విధానం ద్వారా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడం ద్వారా గ్రిడ్ విశ్వసనీయతను మరింత బలోపేతం చేయవచ్చని వివరించారు.

ఈ ప్రదర్శనకు సమ్మిట్‌లో విశేష స్పందన లభించింది. సంప్రదాయ విద్యుత్ పంపిణీ సంస్థను సాంకేతిక ఆధారిత, డిజిటల్‌గా సమగ్ర వ్యవస్థగా మారుస్తున్న ఉత్తమ నమూనాగా ఏపీఈపీడీసీఎల్ ను ప్రశంసించారు.

ఏపీఈపీడీసీఎల్ భవిష్యత్ చర్యల్లో భాగంగా ఏ ఐ ఆధారిత కమర్షియల్ లాస్ డిటెక్షన్, ఇంటెలిజెంట్ యుటిలిటీ ఆపరేషన్ సెంటర్ (ఐయుఓసి) స్థాపన, రియల్‌టైమ్ ఫీడర్ మానిటరింగ్, డిమాండ్ రెస్పాన్స్ వంటి ఆధునిక విధానాలను అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

డిజిటలైజేషన్ నుండి స్పేషియల్ ఇంటెలిజెన్స్ దిశగా ఏపీఈపీడీసీఎల్ చేసిన ఈ ప్రయాణం దేశానికి, అంతర్జాతీయ వేదికలకు ఆదర్శంగా నిలుస్తుందని సీఎండి పృథ్వీతేజ్ తెలిపారు.

## పాకిస్థాన్ సైనికుల కిడ్నాప్

# బలోచ్ లిబరేషన్ ఆర్మీ దురాగతం



ఇస్లామాబాద్: పాకిస్థాన్‌లో మరోసారి ఉద్రిక్తతలు నెలకొన్నాయి. పాకిస్థాన్ సైనికుల్ని బలూచ్ లిబరేషన్ ఆర్మీ కిడ్మాప్ చేసింది. ఈ మేరకు ఓ వీడియోని విడుదల చేసింది. ఆ వీడియోలో పాక్ సైనికులు బీఎల్ఏ నుంచి తమని సురక్షితంగా కాపాడమని వేడుకుంటున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

ఈ అంశం దాయాది దేశంలో చర్చకు దారి తీసింది. బీఎల్ఏ విడుదల చేసిన వీడియోలో.. పలువురు పాక్ సైనికులు తమ సైనిక గుర్తింపు కార్డులను చూపిస్తూ.. "మమ్మల్ని రక్షించండి" అని కన్నీళ్లు పెట్టుకుని, పాక్ సర్కారును వేడుకుంటున్న దృశ్యాలు కనిపించాయి. అయితే,'మీ సైనికుల్ని మేం కిడ్నాప్ చేశాం' అంటూ బీఎల్ఏ విడుదల చేసిన వీడియోల్ని పాక్ సైన్యం ఖండించింది. మా సైనికులు సురక్షితంగా ఉన్నారు. మీరు మా సైనికుల్ని కిడ్నాప్ చేయలేదు'అని ఖండించింది.

బలోచ్ లిబరేషన్ ఆర్మీ కిడ్నాప్ చేసిన ఎనిమిది మంది పాక్ సైనికుల కిడ్నాప్ అనంతరం పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌కు అల్టిమేటం జారీ చేసింది. పాక్ కిడ్నాప్ చేసిన బీఎల్ఏ ప్రతినిధుల్ని వారంలో విడుదల చేయాలని ఆదేశించింది. ఆ గడువు ముగిసేలోపు చర్యలు తీసుకోకపోతే తాము కిడ్నాప్ చేసిన సైనికులను హత మారుస్తామని హెచ్చరించింది.

అయితే,ఆ హెచ్చరికల్ని పాక్ ప్రభుత్వం పట్టించుకోలేదు. మీరు కిడ్నాప్ చేసింది మా సైనికుల్ని కాదని తేల్చి చెప్పింది. దీంతో ప్రభుత్వం తీరుపై కిడ్నాప్‌కు గురైన పాక్ సైనికుల అసహనం వ్యక్తం చేశారు.బలోచ్ మమ్మల్ని కిడ్నాప్ చేసింది. అయినా మీరు మమ్మల్ని పాక్ ఆర్మీకి చెందిన వారు కాదని ఎలా చెబుతారని పాక్ సైనికులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. బలోచ్ మీడియా ప్రతినిధి హక్కాల్ విడుదల చేసిన ఆ వీడియోలో ఆర్మీ దుస్తులు ధరించిన ఎనిమిది మంది ఆర్మీ సైనికులు ఉన్నారు.

ఆ వీడియోలో ఓ పాక్ ఆర్మీ సైనికుడు ఆవేదన వ్యక్తం చేస్తూ మాట్లాడుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. పాక్ ఆర్మీ ఐడీ కార్డు కెమెరాకు చూపిస్తూ .. ఇదిగో చూడండి. ఇది దేశ ఆర్మీ నాకు జారీ చేసింది. నా తండ్రి వికలాంగుడు. నేనే మా ఇంట్లో పెద్దవాడిని. మేము మీ సిబ్బంది కాదని చెప్పి అన్యాయం చేయొద్దు. మేం మీ సిబ్బంది కాదని మీరు చెప్పినట్లయితే.. మీరు నన్ను ఎందుకు నియమించారు? వీడియో నకిలీదని మీరు ఎందుకు చెబుతున్నారు?'అని ప్రశ్నించాడు. పాక్ సైనికులు ఇలా ప్రశ్నించడంతో షరీఫ్ ప్రభుత్వం సందిగ్ధంలో పడినట్లు తెలుస్తోంది.

పాక్ సైన్యం ఇచ్చిన వివరణపై బలోచ్ ప్రతినిధులు సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ సైనికులు సురక్షితంగా ఉంటే.. మేం ఎవరిని కిడ్నాప్ చేశాం?. వీడియోల్లో ఉన్నది ఎవరు? అని ప్రశ్నిస్తున్నారు.

# సినిమా

## శంకరాభరణం
# తొలి హీరో కృష్ణంరాజు



1979 ప్రాంతంలో రిలీజ్ అయి సూపర్ డూపర్ హిట్ కొట్టిన కళా తపస్వి కె విశ్వనాథ్ వారి కళాఖండం శంకరాభరణం మూవీ తెలుగు సినిమా ఖ్యాతిని ఖండాంతరాలకు తీసుకెళ్ళింది. ఈ మూవీ రిలీజ్ అయి అర్ధ శతాబ్దానికి చేరువ అవుతున్నా ఆ ఫ్లేవర్ అయితే పోలేదు. ఈ రోజుకీ శంకరాభరణం గురించి అంతా మాట్లాడుకుంటారు. ఈ మూవీని ఒక తపస్సులా భావించి విశ్వనాథ్ తీశారు. ఆ సినిమా తరువాతనే ఆయనకు కళా తపస్వి అన్న పేరు కూడా వచ్చింది. రెబెల్ స్టార్ తో ఈ మూవీ విషయంలో చాలా ఆసక్తికరమైన విషయాలు తెర వెనక జరిగాయి. ఈ మూవీని తీయాలని అనుకున్నపుడు అప్పటి టాలీవుడ్ టాప్ హీరోలలో ఒకరైన రెబెల్ స్టార్ కృష్ణం రాజుని మొదట అప్రోచ్ అయ్యారుట. హీరో పాత్ర ఉదాత్తమైనది. పాటలు హీరోయిన్ అన్నవి లేవు. సంగీత ప్రదానమైన చిత్రం. దాంతో ఈ మూవీ చేసే సమయానికి రెబెల్ స్టార్ గా క్రిష్ణం రాజు ఇండస్ట్రీలో వీర విహారం చేస్తున్నారు. కటకటాల రుద్రయ్య మూవీ ఆయన రెబెల్ స్టార్ ఇమేజ్ ని ఓవర్ నైట్ ఎక్కడితో తీసుకెళ్ళింది. ఆ సమయంలో ఈ మూవీలో హీరో అంటే ఆయన సున్నితంగా నో చెప్పారని చెబుతారు. ఇక ఈ మూవీ విషయంలో చాలా మందిని చాయిస్ గా పెట్టుకున్నా ఎక్కడా సెట్ కావడం లేదు. ఈ మూవీకి హీరో పాత్ర చాలా కీలకం. పైగా కథ కూడా ఆయన చుట్టే తిరుగుతుంది. పైగా నడి వయసు దాటిన పాత్రగా ఉండాలి. దాంతో ఈ మూవీకి అన్నీ రెడీ అయినా హీరో ఎంపిక ఒక చాలెంజ్ గా మారింది అని చెబుతారు. అయితే అదే సమయంలో రారా క్రిష్ణయ్య అని ఒక మూవీ వచ్చింది. అందులో పెద్దాయన పాత్రలో జేవీ సోమయాజులు తొలిసారిగా వెండి తెర మీద కనిపించారు. ఆ మూవీకి ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్పీ బాలు మ్యూజిక్ డైరెక్టర్. దాంతో ఆయన ఈ మూవీలో జేవీ సోమయాజులుని చూసి విశ్వనాథ్ కి చెప్పడంతో ఆయన దృష్టిలో సోమయాజులు పడ్డారు. ఓకే అనుకుని : ఇక జేవీ సోమయాజులుని చూసిన విశ్వనాథ్ కి తాను స్వయంగా రాసిన శంకరాభరణం కథకు ఆయనే అసలైన హీరో అని భావించారుట. ఆ వెంటనే ఓకే చేశారు. అలా ఈ మూవీలో జేవీ సోమయాజులు హీరో అయ్యారు. అంతే కాదు ఆయన ఆ తరువాత ఎన్నో సినిమాల్లో నటించినా ఆయన టోటల్ కెరీర్ లో శంకరాభరణం ల్యాండ్ మార్క్ లా నిలిచిపోయింది. ఇక జేవీ సోమయాజులు ఎవరో కాదు అప్పటికే టాలీవుడ్ లో నటుడుగా స్థిరపడిన జేవీ రమణమూర్తికి స్వయాన అన్న గారు. ఆయనకు విశేష నాటకానుభవం ఉంది. అందుకే ఆయన శంకరాభరణం లో శంకరశాస్త్రి పాత్రలో జీవించేశారు అని చెప్పాలి. టాప్ స్టార్స్ తో మొదలెట్టి : ఇక విశ్వనాథ్ సినీ జీవితం గురించి చూస్తే తమాషాగా ఉంటుంది. ఆయన అక్కినేని నాగేశ్వరారావు హీరో ఆత్మ గౌరవం మూవీతో దర్శకుడిగా పరిచయం అయ్యారు. ఆ తరువాత మహా నటుడు ఎన్టీఆర్ తో వరసగా నాలుగు సూపర్ డూపర్ హిట్ మూవీస్ తీశారు. ఇక క్రిష్ణతో కూడా సినిమాలు తీసిన విశ్వనాథ్ 70 దశకం వచ్చేసరికి హీరో శోభన్ బాబుతోనే ఎక్కువ సినిమాలు తీశారు. వీరిద్దరికీ హిట్ జోడీ అని ఆ రోజుల్లో పేరు ఉండేది. అయితే సిరి సిరి మువ్వ తరువాత విశ్వనాథ్ పంథా మార్చేశారు సంగీతం నాట్యం ఇలా కళా ప్రదానమైన వస్తువును కథనంగా తీసుకుని సినిమాలు తీశారు. అవన్నీ హిట్ కావడమే కాదు విశ్వనాథ్ కి శాశ్వతమైన కీర్తిని తెచ్చిపెట్టారు. 1930 ఫిబ్రవరి 19న క్రిష్ణా జిల్లాలో పుట్టిన విశ్వనాథ్ 2022 ఫిబ్రవరి 2న ఈ లోకాన్ని వీడిపోయారు.

## 40 ఏళ్ల తరువాత
# షాకిస్తున్న కాంబో



భారతీయ సినీ చరిత్రలో ఒక అద్భుత ఘట్టం ఆవిష్కృతం కాబోతోంది. దాదాపు 40 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఇద్దరు దిగ్గజాలు రజనీకాంత్ -కమల్ హాసన్ కలిసి నటిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ గురించి తాజాగా ఒక అధికారిక అప్‌డేట్ వచ్చింది. రెడ్ జియాంట్ మూవీస్ నిర్మిస్తున్న ఈ మెగా మూవీకి సంబంధించిన తాజా విశేషాలు ఆసక్తిని కలిగిస్తున్నాయి. రజనీ-కమల్ హాసన్ కలయికలో ఈ చారిత్రాత్మక ప్రాజెక్ట్ అధికారికంగా ఫిబ్రవరి 20 మధ్యాహ్నం 12:07 గంటలకు లాంచ్ కానుంది. ఈ రోజు (ఫిబ్రవరి 19) రాత్రి 7:12 గంటలకు విడుదలైన పోస్టర్ సోషల్ మీడియాను ఊపేస్తోంది. ఈ 7:12 టైమ్‌నే ఎందుకు ఎంపిక చేసారు? అంటే.... కమల్ హాసన్ పుట్టినరోజు నవంబర్ 7ని, రజనీకాంత్ పుట్టినరోజు డిసెంబర్ 12ని సూచిస్తుందని కోలీవుడ్ మీడియా విశ్లేషిస్తోంది. ఈ భారీ చిత్రానికి నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల లోకేష్ కనగరాజ్ పేరు వినిపించినా, చివరికి 'జైలర్' ఫేం నెల్సన్ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను హ్యాండిల్ చేస్తున్నారు. దీనిని సుమారు 600 కోట్లకు పైగా బడ్జెట్‌తో నిర్మిస్తున్నారని కథనాలొస్తున్నాయి. కేవలం రజనీకాంత్ రెమ్యునరేషనే 225 కోట్ల వరకు ఉండొచ్చని సమాచారం. కథానాయికల ఎంపికపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. లాంచింగ్ తర్వాత దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. రాజ్ కమల్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ కూడా నిర్మాణంలో భాగస్వామిగా కొనసాగనుంది. ఇది ఒక లైట్ హార్టెడ్ యాక్షన్ కామెడీ డ్రామా. స్నేహం నేపథ్యంగా సాగే ఈ సినిమాలో ఇద్దరు సూపర్ స్టార్లు సరికొత్త అవతారంలో కనిపించబోతున్నారు. ఇప్పటికే వీరిద్దరిపై ఒక 80ల నాటి రెట్రో స్టైల్ ప్రోమో షూట్ పూర్తి చేసినట్లు సమాచారం. ఈ సినిమా షూటింగ్ 2026 ఆగస్టు లేదా సెప్టెంబర్ నుండి ప్రారంభం కానుంది.



## హేబల్‌వంత్‌లో ఎంటర్‌టైన్‌మెంట్‌తో
# థియేటర్లు ఊగిపోతున్నాయి



ప్రామిసింగ్ కథానాయకుడు సుహాస్, శివానీ నాగారం జంటగా రూపొందిన హిలేరియస్ ఎంటర్‌టైనర్ హే బల్‌వంత్. గోపీ అచ్చర దర్శకత్వంలో త్రిశుల్ విజనరీ స్టూడియోస్ పతాకంపై బి.నరేంద్ర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. బన్నీవాస్, వంశీ నందిపాటిల సక్సెస్‌ఫుల్ ద్వయం నందిపాటి ఎంటర్ టైన్‌మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. ఈనెల 20న ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం హిలేరియస్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల అభినందనలతో పాటు, విమర్శకుల ప్రశంసలు అందుకుంటూ బ్లాక్‌బస్టర్ టాక్‌తో దూసుకపోతుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం సక్సెస్‌మీట్‌ను ఏర్పాటుచేసింది. ఈసందర్భంగా వంశీ నందిపాటి మాట్లాడుతూ ఎక్కడ షోలు వేసినా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఓవర్‌సీస్‌లో ప్రీమియర్స్‌కు 100కె వరకు కలెక్ట్ చేసింది. చాలా పాజిటివ్‌గా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో ప్రీమియర్స్ ఫుల్స్ అయ్యాయి. మార్నింగ్‌తో పోల్చితే.. మ్యాట్నీకి కలెక్షన్లు పెరిగాయి. ఎంతో ఒత్తిడిలో ఉన్న వారికి హే బల్‌వంత్ సినిమా మెడిసిన్ లాంటంది ఎంతో హాయిగా మనసు తేలిక అవుతుంది. అందరూ ప్యామిలీస్‌తో చూసి ఎంజాయ్ చేస్తున్నారు. ఓ మంచి సినిమా చూసిన ఫీల్ కలుగుతుంది. ఈ వీకెండ్‌లో బ్రేక్ ఈవెన్ అవుతుందని ఆశిస్తున్నాను అన్నారు.

# ట్రెండీ లుక్‌తో మైండ్ బ్లాక్

గ్లోబల్ ఐకన్ ప్రియాంక చోప్రా తన కొత్త హాలీవుడ్ మూవీ 'ది బ్లఫ్' ప్రెస్ టూర్ లో బిజీబిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ఈనెల 25న విడుదలవుతుండగా ప్రచారంలో అదరగొడుతోంది. పీసీ లేటెస్ట్ ఫోటోషూట్లు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. ముఖ్యంగా తాజా ఫోటోషూట్ లో వైట్ అండ్ వైట్ కో-ఆర్డ్ సెట్ లుక్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యింది. దుస్తుల డిజైన్ ని విశ్లేషిస్తే, ప్రెస్ టూర్ మొదటి రోజు కోసం ప్రియాంక ఒక క్లాసీ వైట్ బ్లేజర్.. దానికి మ్యాచింగ్ అయ్యే వైట్ వైడ్-లెగ్ ట్రౌజర్స్‌ని ఎంపిక చేసుకుంది. ఇది చాలా పవర్‌ఫుల్ ఎలివేషన్ తో ప్రొఫెషనల్ లుక్‌ని ఇస్తూనే పీసీఆమెలోని ఫ్యాషన్ ఐకాన్‌ను ఎలివేట్ చేసింది. ఈ వైట్ లుక్‌కు కాంట్రాస్ట్‌గా నిమల్ గోల్డ్ జ్యువెలరీ, స్టైలిష్ సన్ గ్లాసెస్ ధరించింది. ముఖ్యంగా పీసీ థై స్లిట్ ఎలివేషన్ ఉన్న గౌన్, ఇన్నర్ అందాలను ఆవిష్కరించే స్టైల్ యూత్ కి కనెక్టయింది. ప్రియాంక ఈ ఫోటోలను షేర్ చేస్తూ తన సినిమా థీమ్ అయిన పైరేట్ కోర్‌ను కూడా ప్రస్తావించింది. సినిమా కాన్సెప్ట్ ప్రకారం.. ఇందులో ఒక సముద్రపు దొంగ పాత్రలో పీసీ నటిస్తోంది. కాబట్టి ప్రెస్ టూర్ లో కూడా ఆ పైరేట్ వైబ్‌ని (లెదర్, బూట్స్, లేదా అడ్వెంచరస్ ఎలిమెంట్స్) తన మోడ్రన్ డ్రెస్సింగ్‌లో మిక్స్ చేస్తోంది. ఈ సినిమా ప్రమోషన్స్ కోసం ప్రస్తుతం లండన్, అమెరికాలోని వివిధ నగరాల్లో పర్యటిస్తోంది. 43 ఏళ్ల వయసులో కూడా ప్రియాంక తన ఫ్యాషన్ సెన్స్‌తో నేటి తరం కు గట్టి పోటీ ఇస్తోంది. ప్రయోగాత్మకమైన దుస్తులను ఎంచుకోవడంలో ఎప్పుడూ ముందే ఉంటుంది. ది బ్లఫ్ ఫిబ్రవరి 25 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది. 19వ శతాబ్దపు కరేబియన్ దీవుల నేపథ్యంలో సాగే ఈ యాక్షన్ డ్రామాలో ప్రియాంక తన కుటుంబాన్ని కాపాడుకునే బ్లడీ మేరీ అనే పాత్రలో నటిస్తోంది.

## సరికొత్త సినిమాటిక్
# యూనివర్స్ 'టాక్సిక్'



2026లో సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోన్న సినిమాల్లో 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' ఒకటి. పోస్టర్స్, గ్లింప్స్ అంటూ కొన్ని నెలలుగా సినిమా ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తోందో మనం చూస్తూనే ఉన్నాం. దీంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. రాకింగ్ స్టార్ యశ్ బర్త్ డే సందర్భంగా 'ఇంట్రడ్యూసింగ్ రాయ' అంటూ తన పాత్రను పరిచయం చేస్తూ రిలీజ్ చేసిన గ్లింప్స్ ఎంత సంచలనమయ్యిందో అందరికీ తెలిసిందే. కియారా అద్వానీ నాడియాగా, హుమా ఖురేషి ఎలిజబెత్‌గా, నయనతార గంగగా, తారా సుతారియా రెబెక్కాగా, రుక్మిణి వసంత్ మెల్లిసాగా అద్భుతమైన పాత్రల్లో కనిపించనున్నారు. వారి పాత్రలకు సంబంధించిన పోస్టర్స్‌కు సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా శుక్రవారం రోజున టాక్సిక్ మూవీ టీజర్ విడుదలై అభిమానులను అలరిస్తోంది. టాక్సిక్ టీజర్‌ను కన్నడ, హిందీ, తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో రిలీజ్ చేశారు. టాక్సిక్ టీజర్ ను గమనిస్తే.. ఒక విస్తృతమైన, గొప్పదైన సినిమాటిక్ ప్రపంచాన్ని ఆవిష్కరిస్తోంది. ఇది ఒక వైపు చూడటానికి రంగుల ప్రపంచంలా కనిపిస్తూనే, హింసాత్మకమైన స్వరూపాన్ని కూడా ప్రదర్శిస్తుంది. సర్కస్ వాతావరణం, తూర్పు ఆసియా శైలిని గుర్తు చేసే నేపథ్యాల వరకు వివిధ కాలాల్లో కథ ప్రయాణిస్తున్నట్లు టీజర్‌ను రూపొందించారు. మొత్తం మీద ఒక డార్క్, కాస్త రఫ్ టోన్‌తో టీజర్ కనిపిస్తుంది.

## యస్ ఎల్ వి సినిమాస్ నూతన చిత్రం



మా ఊరి ప్రేమకథ చిత్రంతో హీరోగా పరిచయం అయిన మంజునాథ్.. తెలుగు చిత్ర పరిశ్రమలో తనకంటూ మంచి పేరు, గుర్తింపు తెచ్చు కోవాలని ..వరుసగా సినిమాలు చేస్తూ.. ఇండస్ట్రీలో దూసుకుపోతున్నారు. రౌడీ విక్రమ్, పక్కా ప్రేమికుడు, చిత్రాలు షూటింగ్ చివరి దశలో ఉండగానే మరొక చిత్రానికిశ్రీకారం చుట్టారు.. హీరో మంజునాథ్. శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి క్రియేషన్స్ పతాకంపై నూతన దర్శకుడు అభిరామ్ గంటా దర్శకత్వంలో టాలెంటెడ్ యాక్టర్ మంజునాథ్ హీరోగా వి. లక్ష్మి దేవి నిర్మిస్తోన్న ప్రొడక్షన్ నంబర్‌వన్ చిత్రం ఫిబ్రవరి 19న హైదరాబాద్ సంస్థ కార్యాలయం లో పూజాకార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. దేవుని పటాలపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి హీరో మంజునాథ్ క్లాప్ నివ్వగా డీవోపీ శేఖర్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఈ సన్నివేశానికి చిత్ర దర్శకుడు అభిరామ్ గంటా గౌరవదర్శకత్వం వహించారు. అనంతరం ... హీరో మంజునాథ్ మాట్లాడుతూ.. నేను హీరోగా నటించిన మా ఊరి ప్రేమకథ చిత్రం మంచి హిట్ అయి హీరోగా నాకు మంచి పేరు తెచ్చింది. వెంటనే రౌడీ విక్రమ్ సినిమా అవకాశం వచ్చింది. ఆ చిత్రం షూటింగ్ చివరి దశలో వుంది.

# నేను రెడీ షూటింగ్ పూర్తి



యంగ్ హీరో హవిష్, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ త్రినాధ రావు నక్కినతో కలసి చేస్తున్న కంప్లీట్ ఎంటర్టైనర్ నేను రెడీ. హర్నిక్స్ ఇండియా ఎల్.ఎల్.పి బ్యానర్‌పై నిఖిల కొనేరు నిర్మిస్తున్న ఈ చిత్రంలో హవిష్ సరసన కావ్య థాపర్ కథానాయికగా నటిస్తోంది. పోస్టర్లు, టైటిల్, టీజర్ గ్లింప్స్ తో ఇప్పటికే సినిమా మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. నిన్న రామోజీ ఫిలిం సిటీలో క్లైమాక్స్ షూట్ చేశారు. ఈరోజుతో షూటింగ్ మొత్తం కంప్లీట్ అయ్యింది. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. ఈ సినిమా త్రినాధ రావు నక్కిన మార్క్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనర్. అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేలా నేను రెడీ ని సిద్ధం చేస్తున్నారు. హీరో హవిష్ కెరీర్ లో నేను రెడీ అద్భుతమైన ఎంటర్టైనింగ్ ఫిల్మ్ గా ఉండబోతోంది. షూటింగ్ పూర్తి కావడంతో త్వరలోనే మేకర్స్ ప్రమోషన్స్ కిక్ స్టార్ట్ చేస్తారు. ఈ సినిమాలో బ్రహ్మానందం, వెన్నెల కిషోర్, మురళీ శర్మ, శ్రీలక్ష్మి, జిటివి గణేష్, రోహిణి, హరితేజ వంటి ప్రముఖ తారాగణం ప్రేక్షకులకు నవ్వులు పంచేందుకు సిద్ధంగా వున్నారు. ఈ మధ్య కాలంలో ఇంత మంచి స్టార్ కాస్ట్ వున్న సినిమా నేను రెడీ కావడం విశేషం. స్టార్ కంపోజర్ మిక్కీ జె మేయర్ ఈ సినిమా చార్ట్ బస్టర్ ఆల్బమ్ కంపోజ్ చేశారు. నిజార్ షఫీ డీవోపీగా, ప్రవీణ్ పూడి ఎడిటర్ గా పని చేస్తున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044